بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡم   نَحۡمَدُہٗ وَنُصَلِّیۡ عَلٰی رَسُوۡلِہِ الۡکَرِیۡمِ   وَعَلٰی عَبۡدِہِ الۡمَسِیۡحِ الۡمَوۡعُوۡد

وَلَقَدۡ نَصَرَکُمُ اللّٰہُ بِبَدۡرٍ وَّاَنۡتُمۡ اَذِلَّۃٌ (ఆలె ఇమ్రాన్:124)

**సంపాదకులు:** సయ్యద్ రసూల్ నియాజ్

**ఉపసంపాదకులు:** ముహమ్మద్ అక్బర్

సంపుటి 5 సంచిక 35

వార్షిక చందా 500/-రూ॥

బదర్ తెలుగు వార పత్రిక

Weekly BADAR Qadian Telugu

www.akhbarbadrqadian.in

**27 ఆగష్టు 2020, 07 మొహర్రం 1442, హి.ఖ 27 జహూర్ 1399, హి.శ.**


## అహ్మదియ్యా వార్తలు

సయ్యద్నా హజ్రత్ అమీరుల్ మోమినీన్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్, అల్లాహ్ తాలా దయతో క్షేమంగా యున్నారు. **(అల్ హందులిల్లాహ్)**

జమాఅత్ సభ్యులు హుజూరె అన్వర్ గారి ఆయురారోగ్యముల కొరకు, ఉన్నత ఆశయ సాధనాల కొరకు, వారి ప్రత్యేక రక్షణ కొరకు దుఆలు చేయగలరు. అల్లాహ్ తాలా హుజూర్ ను అనుక్షణం రక్షించుచూ దైవదూతలతో సహాయ, సహకారములు అందించుగాక! *(ఆమీన్).*

اَللّٰھُمَّ اَیِّدۡ اِمَامَنَا بِرُوۡحِ الۡقُدُسِ
وَبَارِکۡ لَنَا فِیۡ عُمُرِہٖ وَاَمۡرِہٖ

## పవిత్ర ఖుర్ఆన్ బోధనలు

یٰۤاَیُّہَا الَّذِیۡنَ اٰمَنُوۡا لَا تَاۡکُلُوۡۤا اَمۡوَالَکُمۡ بَیۡنَکُمۡ بِالۡبَاطِلِ اِلَّاۤ اَنۡ تَکُوۡنَ تِجَارَۃً عَنۡ تَرَاضٍ مِّنۡکُمۡ ۟ وَلَا تَقۡتُلُوۡۤا اَنۡفُسَکُمۡ ؕ اِنَّ اللّٰہَ کَانَ بِکُمۡ رَحِیۡمًا ○ (النساء:30)

'' ఓ విశ్వాసులారా! ధర్మహీన పద్ధతులతో మీ ఆస్తులను పరస్పరము కాజేయకుడు. మీ పరస్పర అంగీకారముతో చేయు వ్యాపారమైనచో (మీకు అధికారము గలదు.) మిమ్ములను మీరు ఆర్థికముగా చంపుకొనకుడు. నిశ్చయముగా అల్లాహ్ మీ పట్ల కనికరము చూపును. (నిసా: 30)

నా బైఅత్ పరంపరలో భాగస్వాములైన ఓ మిత్రులారా! అల్లాహ్ తాలా తన ప్రీతిని పొందు మార్గములను అనుసరించు భాగ్యము మీకు, మాకు అనుగ్రహించుగాక! సేవించుటయే జీవిత పరమార్ధమై, మీ సత్కార్యములన్నియు కేవలం సత్యమోహనుడి, మరియు నిత్యఉ దారసీనుడి ప్రీతిని పొందుటకై ఉండవలెను.

**ఉపదేశము: హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం**

నా బైఅత్ పరంపరలో భాగస్వాములైన ఓ మిత్రులారా! అల్లాహ్ తాలా తన ప్రీతిని పొందు మార్గములను అనుసరించు భాగ్యము మీకు, మాకు అనుగ్రహించుగాక! నేడు మీరు అల్ప సంఖ్యాకులు మరియు చిన్న చూపుకు గురవుతున్నారు. అంతేగాకా అల్లాహ్ యొక్క ప్రాచీన విధానమును అనుసరించి మీపై ఒక పరీక్ష సమయం గడుచచన్నది. మీరు మార్గ భ్రష్టులు కావలెనని నలుదిక్కుల నుండి ప్రయత్నములు కొనసాగుచున్నవి. మరియు మీరు అన్ని విధాలుగా హింసించబడుదురు. మరియు అనేక దూషణలను వినవలసి వచ్చును. తమ మాటల ద్వారా, చేతల ద్వారా మిమ్ములను బాధించు ప్రతి ఒక్కరు ఇస్లాంకు సహాయం అందించుచున్నానని భావించుకొనును. మరియు దైవం నుండి కూడ కొన్ని పరీక్షలు నిర్వహించబడును. తద్వారా మీరు అన్ని విధాలుగా పరీక్షించబడుదురు. కావున నేడే ఈ విషయాలను గ్రహించుకొనుము, మీ పస లేని సంబాషణల ద్వారా, లేదా అపహాస్యంనకు ప్రతిచర్యగా అపహాసించుట లేదా దూషణలకు ప్రతికూలముగా దూషించుట వంటి చర్యలు మీ ఆధిక్యతకు, మరియు విజయమునకు దొహదపడు మార్గములు కావు అను విషయంను మీరు ఇప్పుడే తెలుసుకొనుము. ఎందుకనగా ఒకవేళ మీరు ఈ మార్గమునే ఎంచుకొన్నచో మీ హృదయాలు కఠినమగును. అప్పుడు మీరు కేవలం మాటలకే పరిమిత మగుదురు. ఈ చర్యలను అల్లాహ్ తాలా అయిష్ఠపడును. మరియు అసహ్యాపు దృష్టితో చూచును. కావున మీరు అల్లాహ్ మరియు అతని దాసుల ఇరు శాపములను తమపై ఏకం చేసుకొనకుము.

నిశ్చయముగా గుర్తుంచుకొనుము. ప్రజల శాప నార్ధములు దేవుని శాపనార్ధములతో కలియనిచో అవి మనలను ఏమియు చేయలేవు, మరియు దైవము మనలను నాశనం చేయదలచనిచో మనలను మరెవరు నాశనం చేయలేరు. కాని అతడే మన శత్రువైనచో ఇతరులెవరు కూడ మనకు ఆశ్రయం కల్పించలేరు. మనము ఎలా అతనిని సంతృప్తి పర్చగలము?, మరియు అతడు ఎలా మనతో మమేక మగును ? అనే ఆలోచనకు సమాధానముగా అతను పదే, పదే దైవభీతినే నాకు సూచించు చున్నాడు. అందుకే నా ప్రియమైన సోదరులారా! ప్రయత్నమును కొనసాగించుము తద్వారా మీరు పవిత్రులుగా గుర్తింపబడుదురు. ఆచరణ లేకుండ కేవలం మాటలతో ముడిబడినచో అది నిష్ప్రయోజనమే. స్వచ్ఛత లేనిదే స్వీకరణ సాధ్యము కాదు. కావున నష్టాలను కల్గించే పనులన్నింటిని విడనాడి దైవం వైపునకు పాదం మోపడమే దైవభీతి. పరిత్యాగపు సూక్ష్మంశాలలో కూడ పక్షపాతమును చూపకుము. ప్రధమముగా నీ హృదయం లో వినయము, పవిత్రత, స్వచ్ఛతను ఉత్పన్నము చేసుకొనుము. మరియు మీ హృదయాలలో స్వచ్ఛమైన శాంతి స్వభావంను, సహనశీలతను, దీనత్వంను ఏర్పర్చుకొనుము. ఎందుకనగా ప్రతి మంచి, చెడులు మెదట హృదయంలోనే ఉద్భవిస్తాయి. నీ హృదయం చెడు నుండి పరిశుభ్రమైనచో నీ వచనములు, ఇదే విధముగా నీ కళ్ళు, మరియు నీ అవయవములన్నియు కూడ చెడు నుండి పావన మగును. తేజస్సు అయిన అంధాకారమైన ప్రధమముగా హృదయంలోనే జనిస్తాయి. తదపరి నెమ్మదిగా శరీర అవయవము లన్నింటిని ఆవహించుకొనును. కావున మీ హృదయాలను ఎల్లప్పుడు పరిశీలించుకొనుము. ఏ విధముగానైతే తమలపాకులు వేసుకునే వ్యక్తులు పదే పదే తమలపు ఆకును పరిశీలిస్తు చెడిన అంచులను వేరు చేసి విసిరి వేయునట్లు, మీరు కూడ మీ హృదయపు గుప్త అలోచనలను, గుప్త అలవాట్లను, గుప్త ఉద్రేకములను, గుప్త నేర్పరితనమును మీ దృష్టిలోకి తెచ్చుకొని వాటిలోని ఏ ఆలోచనలను, ఏ అలవాట్లను, ఏ ఉద్రేకములను చెడుగా భావించుదురో వాటిని తొలగించి బయటకు విసిరి వేయుము. అలా కానిచో అవి నీ హృదయము నంతయు అపవిత్రము చేయగా చివరికి నీవే బయటకు విసిరివేయ బడుదువు.

అందు కొరకే ప్రయత్నములను కొనసాగించుము. మరియు నీ హృదయపు మంచి అలోచనలు, మంచి ఉద్దేశములు, మంచి ఉద్రేకములు, మంచి కోరికలు, మంచి భావములు నీ అవయవములు మరియు నీ శక్తి సామర్థ్యము లన్నింటి ద్వారా పరిపూర్ణము చెంది బహిర్గతమొనర్చుటకు అల్లాహ్ తాలాతో శక్తిని ధైర్యాన్ని ఆర్జించుము. తద్వారా నీ సత్కార్యములన్ని పరిపూర్ణ స్థాయికి చేరుకొనును. ఎందుకనగా ఏదైన ఆలోచన హృదయములో కల్గినచో, అది హృదయంలోనే దాగినచో అది నీకు ఎలాంటి స్థాయిని సమకూర్చదు. అందుకే దేవుని ఘనతను మధిలో నిల్పుకొనవలెయును. మరియు అతని ప్రతాపంను కళ్ళముందుంచు కొనవలెయును. మరల గుర్తుంచు కొనుము పవిత్ర ఖుర్ఆన్‌లో 500 లకు పైగా ఆజ్ఞలు గలవు. మరియు అతను మీ ప్రతి అవయవములకు, శక్తులన్నింటికి, రూపురేఖలన్నింటికి, పరిస్థితులన్నింటికి, అన్ని వయస్సుల వారికి, ప్రతి ఒక్క అవగాహనకు, ప్రతి ఒక్క వ్యక్తిత్వానికి, ప్రతి నడవడికకు, మరియు వ్యక్తిగతంగా, వ్యక్తుల పరంగా ఒక్కొక్క తేజస్సును ఆమంత్రణము చేయడమైనది. కావున నీవు దైవానికి కృతజ్ఞతలు తెల్పుకొనుచు ఆ ఆహ్వానమును స్వీకరించుము. ఎన్ని రకముల అహారమును నీకై తయారు చేయించడం జరిగినదో వాటన్నింటిని భుజించుము. వాటి నుండి ప్రయోజనం పొందుము. ఏ ఒక్క వ్యక్తి కూడ ఆ ఆజ్ఞలన్నింటిలో నుండి ఒక్కదానినైన విడిచినచో అతడు న్యాయ నిర్ణయ దినమున తప్పక సమాధానము ఇవ్వ వలసి యుండునని నేను నిజముగా తెల్పుచున్నాను.

ఒక వేళ మీరు విముక్తిని కోరుకున్నచో ఈ ప్రియమైన ధర్మాన్ని స్వీకరించుము. మరియు వినయంతో ఖుర్ఆన్ యొక్క భారంను మ్రోయుటకు సిద్దపడుము. ఎందుకనగా దుష్టుడు నాశనమగును.


జమీల్ అహ్మద్ నాసిర్, ప్రింటర్ పబ్లిషర్ గారు ఫజ్లె ఉమర్ ప్రింటింగ్ ప్రెస్ ఖాదియాన్‌లో ముద్రించి ఆఖ్బారె బదర్ ఖాదియాన్ కార్యాలయము నుండి ప్రచురించిరి. ప్రోపరైటర్, నిగ్రాన్ బదర్ బోర్డ్ ఖాదియాన్

# జుమా ప్రసంగము

గత జుమాలో హ్రజత్ సఅద్ బిన్ ముఆజ్ రజి ప్రస్తావన కొనసాగు చుండెను. అహ్జాబ్ యుద్ధం మరియు హ్రజత్ సఅద్ బిన్ ముఆజ్ రజిల గూర్చి ప్రస్తావించుతూ హ్రజత్ మిర్జా బషీర్ అహ్మద్ రజి గారు సీరత్ ఖాతమున్నబీయ్యీన్‌లో ఈ విధముగా వ్రాసారు:"ఆ యుద్ధంలో ముసల్మానులకు ఎక్కువగా ప్రాణ నష్టం కలుగలేదు. అనగా కేవలం ఐదుగురు, ఆరుగురు ముసల్మానులు మాత్రమే అమరులైనారు. కాని ఆ యుద్ధంలో ఔస్ తెగ ప్రధాన నాయకులైన సఅద్ బిన్ ముఆజ్ రజి చాలా తీవ్రంగా గాయపడ్డారు. చివరికి ఆ గాయం వలనే వారు ప్రాణాలు కోల్పోయారు.

అవిశ్వాసులలో ఒకడైన ఇబ్నే అరిఖా హ్రజత్ సఅద్ బిన్ ముఆజ్ రజి పై బాణాలు వేశాడు. అతడు ఒకబాణం వేస్తూ నేను ఇబ్నే అరిఖా అని పలికినాడు. ఆ బాణము హ్రజత్ సఅద్ రజి భుజానికి ఉన్నటువంటి రక్త నాళానికి తగిలింది. ఫలితముగా వారు గాయపడ్డారు. ఆ సమయంలో హ్రజత్ సఅద్ రజి అల్లాహ్ తాలాతో ఈ విధముగా దుఆ చేశారు. ఓ అల్లాహ్! బనూ ఖురైజా వారి విషయంలో నేను సంతృప్తి చెందునంత వరకు నీవు నాకు మరణాన్ని ప్రసాదించకుము.

హ్రజత్ జాబిర్ రజి ఇలా ఉల్లేఖించారు: నేను దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం తెల్పుచుండగా ఇలా విన్నాను. సఅద్ బిన్ ముఆజ్ రజి మృతి చెందినప్పుడు దైవ సింహాసం చలించి పోయినది.

జన్నతుల్ బఖీలో హ్రజత్ సఅద్ బిన్ ముఆజ్ రజి కొరకు సమాధిని త్రవ్విన వారిలో నేను కూడ ఒకరిని. మేము ఏ భాగంలో మట్టిని త్రవ్విన కూడ కస్తూరి వంటి సువాసన వచ్చేది. అలా మేము సమాధికి సరిపడునంత లోతును త్రవ్వినాము. అప్పుడు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం అక్కడి వచ్చారు. హ్రజత్ సఅద్ రజి జనాజను సమాధి ప్రక్కన దించారు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం జనాజ నమాజ్‌ను చదువించారు.

ప్రస్తావించబడు మరొక అనుచరుడి పేరు హ్రజత్ సఅద్ బిన్ అబీ వఖాస్ రజి . హ్రజత్ సఅద్ రజి ను అబూ ఇస్‌హాఖ్ అని కూడ పిలిచేవారు. వారి తండ్రి పేరు మాలిక్ బిన్ అహైబ్ కాగా మరి కొన్ని కథనాలలో మాలిక్ బిన్ వహైబ్ అని పేర్కొనడం జరిగింది. వారి తండ్రి గారు అబూ వఖాస్ అనే పేరుతో గుర్తింపు పొందారు. అందుకే ఈ అనుచరుడి పేరు సఅద్ బిన్ అబీ వఖాస్ అని పిలుచుకోవడం జరుగుతుంది. వీరి తల్లి గారి పేరు హమ్నా బిన్త్ సుఫ్యాన్.

ఇస్లాం ప్రారంభ రోజులలో ముసల్మానులు చాటుగా నమాజ్‌లు చేస్తుండేవారు. ఒకసారి హ్రజత్ సఅద్ రజి మక్కాలోని ఒక లోయలో కొందరు అనుచరులతో కలసి నమాజ్ సల్పుచుండెను. అక్కడికి అన్యారాధులు చేరుకున్నారు. వారు ముసల్మానులను హేళన చేయడం ప్రారంభించారు. వారి ధర్మము అనగా ఇస్లాంలో లోపాలు చూపించడం ప్రారంభించారు. కొట్టుకునే వరకు పరిస్థితి చేరుకున్నది. హ్రజత్ సఅద్ రజి ఒక అవిశ్వాసుని తలపై ఒంటె ఎముకతో బలంగా కొట్టడం వలన అతని తలకు గాయమైనది. ఇస్లాంలో మొదటి సారి రక్తం కార్చు సంఘటన అది.

నేడు కూడ నేను రెండు మూడు పరోక్ష జనాజ నమాజ్‌లను చదివించెదను. వాటిలో మొదటి జనాజ గౌ॥ మాస్టర్ అబ్దుసమీ ఖాన్ గారిది. వీరు కటోగడికి చెందిన వారు. జులై 6వ తేదిన రబ్వాలో మృతి చెందారు. రెండవ జనాజ గౌ॥ సయ్యద్ ముజీబుల్లాహ్ సాధిఖ్ గారిది. వీరు మే 28వ తేదినా 83 సంవత్సరాల వయస్సులో మృతి చెందారు. మూడవ జనాజ నమాజ్ మన పూర్వ సేవకులు, దైవ మార్గపు ఖైది రానా నయీమొద్దీన్ గారిది. ఇన్నా లిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజివూన్. అల్లాహ్ తాలా వారిని కరుణించును గాకా!, వారి స్థాయిని అంతస్తులను పెంచు గాకా!.

**సయ్యద్నా అమీరుల్ మోమినీన్ హ్రజత్ మిర్జా మస్రూర్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ క్రీ.శ 17 జులై 2020,(17 వఫా 1399 హి.ష) తేదిన మస్జిద్ ముబారక్ ఇస్లామాబాద్‌లో ప్రసంగించిన జుమా ఖుత్బా.**

أَشْهَدُ أَنْ لَّا إِلٰهَ إِلَّا اللّٰهُ وَحْدَهٗ لَا شَرِيكَ لَهٗ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهٗ وَرَسُوْلُهٗ

أَمَّا بَعْدُ فَأَعُوْذُ بِاللّٰهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيْمِ ـ بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ

اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعَالَمِيْنَ ـ اَلرَّحْمٰنِ الرَّحِيْمِ ـ مٰلِكِ يَوْمِ الدِّيْنِ ـ

اِيَّاكَ نَعْبُدُ وَاِيَّاكَ نَسْتَعِيْنُ ـ اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيْمَ ـ

صِرَاطَ الَّذِيْنَ اَنْعَمْتَ عَلَيْهِمْ غَيْرِ الْمَغْضُوْبِ عَلَيْهِمْ وَلَا الضَّآلِّيْنَ ـ

గత జుమాలో హ్రజత్ సఅద్ బిన్ ముఆజ్ రజి ప్రస్తావన కొనసాగు చుండెను. అహ్జాబ్ యుద్ధం మరియు హ్రజత్ సఅద్ బిన్ ముఆజ్ రజిల గూర్చి ప్రస్తావించుతూ హ్రజత్ మిర్జా బషీర్ అహ్మద్ రజి గారు సీరత్ ఖాతమున్నబీయ్యీన్‌లో ఈ విధముగా వ్రాసారు:

"ఆ యుద్ధంలో ముసల్మానులకు ఎక్కువగా ప్రాణ నష్టం కలుగలేదు. అనగా కేవలం ఐదుగురు, ఆరుగురు ముసల్మానులు మాత్రమే అమరులైనారు. కాని ఆ యుద్ధంలో ఔస్ తెగ ప్రధాన నాయకులైన సఅద్ బిన్ ముఆజ్ రజి చాలా తీవ్రంగా గాయపడ్డారు. చివరికి ఆ గాయం వలనే వారు ప్రాణాలు కోల్పోయారు. ముసల్మానులకు ఈ నష్టం ఎన్నడు భర్తీచేయలేని నష్టముగా మిగిలిపోయింది. శత్రువు సైన్యంలో కూడ కేవలం ముగ్గురు మాత్రమే మరణించారు. కాని ఈ యుద్ధం వలన ఖురైష్‌లకు ఎంత పెద్ద దెబ్బతగిలిందనగా తరువాత కాలంలో వారు ఎన్నడు కూడ ముసల్మానులకు వ్యతిరేకముగా ఇలా బృందాలుగా ఏర్పడి గాని లేదా మదీనాపై కలిసికట్టుగా గాని దాడి చేయుటకు సహసించలేదు. అలా ఆఁ హ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం చేసిన భవిష్యవాణి ఒక్కొక్క పదం పూర్తి గావించబడింది. "

(సీరత్ ఖాతమున్నబీయ్యీన్ రచయిత మిర్జా బషీర్ అహ్మద్ రజి, ఎం.ఏ పుట 595).

నేను ముందుగా తెల్పినట్లు గత జుమాలో కూడ ఈ విషయం ప్రస్తావించడం జరిగింది. హుజూర్ (స) ఇలా తెల్పినారు: ఇక మనపై దాడి చేయుటకు అవిశ్వాసులు సహసించరు. హ్రజత్ సఅద్ బిన్ ముఆజ్ రజికు ఖందఖ్ యుద్ధంలో మనికట్టుకు తీవ్రమైన గాయమైనది. ఆ గాయం వలనే వారు రజి అమరులైనారు. హ్రజత్ ఆయిషా రజియల్లాహ్ తాలా అన్‌హా ఇలా ఉల్లేఖించారు. నేను ఖందఖ్ యుద్ధం రోజున బయటికి వెళ్ళాను. ప్రజల అడుగుల గుర్తులను అనుసరిస్తూ నేను నడుస్తున్నాను. ఇంతలోనే వెనుక నుండి చప్పుడు వినిపించింది. నేను వెనుకకు తిరిగి చూడగా, హ్రజత్ సఅద్ బిన్ ముఆజ్ రజి తన సోదరుడి కుమారుడు హారిస్ బిన్ ఔస్‌రజిను వెంట బెట్టుకొని ఢాలు తీసుకొని వస్తున్నారు. హ్రజత్ సఅద్ బిన్ ముఆజ్ రజి నా ప్రక్క నుండి యుద్ధాన్ని ప్రోత్సహించునట్టి పద్యంను చదువుతూ ముందుకు వెళ్ళెను.

లబిస ఖలీలన్ యుద్‌రికుల్ హైజా హమల్

మా అహసనల్ మౌత ఇజా హానల్ అజల్!.

అనగా: దాడిచేయు వారు యుద్ధంలో పాల్గొనునంత వరకు కొద్దిగా వేచి యుండుము. నిర్ణయిత సమయంలో వచ్చునటు వంటి మరణం ఎంత గొప్పగా ఉంటుందో.

హ్రజత్ ఆయిషా రజియల్లాహ్ తాలా అన్‌హా మరల ఇలా తెల్పినారు: హ్రజత్ సఅద్ బిన్ ముఆజ్‌రజి శరీరంపై ఒక కవచం ఉండెను. ఆ కవచం

నుండి వారి శరీరపు ఇరువైపుల బయటికి కనిపించుచుండెను. అనగా వారి శరీరం వెడల్పుగా, దిట్టముగా ఉండడం వలన ఆ కవచం సరిపడక శరీరం బయటికి కనిపించసాగెను. మరల ఇలా అన్నారు: వారి శరీరం ఇరువైపుల నుండి బయటికి కనిపిస్తున్నందున వారు రజి గాయపడుదురనే ఆలోచన నాలో కల్గింది. హజ్రత్ సఅద్ రజి పొడుగాటి ఎత్తును, పుష్టికరమైన శరీరాన్ని కల్గి ఉన్నవారిలో ఒకరు. (అత్తభ్ఖాతుల్ కుబ్రా లి ఇబ్నే సఅద్ అల్ జజుల్ సాలిస్ పుట 322, సఅద్ బిన్ ముఆజ్, దారుల్‌కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ లబాన్నన్ 1990).

హజ్రత్ సఅద్ బిన్ ముఆజ్ రజిను ఇబ్నే అర్కా గాయపర్చెను. ఇబ్నే అరిఖా పూర్తి పేరు హబ్బాన్ బిన్ ఇబ్నే మున్నాఫ్. ఇతడు బనూ ఆమిర్ బిన్‌లువ్వి తెగకు చెందిన వాడు. అరిఖా అతని తల్లి పేరు. ( అల్ అసాబా ఫిత్తమీజ్‌స్సహాబ లి ఇబ్నే హజర్ ఉస్కలాని సంపుటి 3, పుట 71, సఅద్ బిన్ ముఆజ్, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 2005)

హజ్రత్ జాబిర్ రజి ఇలా ఉల్లేఖించారు: హజ్రత్ సఅద్ బిన్ ముఆజ్ రజి భుజపు రక్తనాళానికి బాణము తగిలింది. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం తమ స్వహస్తలతో బాణపు కొనను బయటికి తీసారు. ఆ తరువాత ఆ బాణము కొనతో కొద్దిగా కోసి ఆ చోటును కాల్చి వాతపెట్టారు. లేదా ఆ గాయాన్ని కొద్దిగా కోసి కాల్చి వాత పెట్టినారు. ఫలితముగా ఆ గాయము మానిపోయింది. హుజూర్ (స) మరల ఆ గాయాన్ని కోసి మరల కాల్చినారు. అనగా బాణము గ్రుచ్చుకున్న చోట మరల కోసి కాల్చి వాత పెట్టారు.

(సహి ముస్లిం, కితాబుల్ స్సలాము బాబ్ లికుల్లి దాఇన్, దవాఉన్ వస్తిహ్‌బాబి త్తదావి హదీస్ 2208)

హజ్రత్ ఆయిషా రజి ఇలా ఉల్లేఖించారు: అవిశ్వాసులలో ఒకడైన ఇబ్నే అరిఖా హజ్రత్ సఅద్ బిన్ ముఆజ్ రజి పై బాణాలు వేశాడు. అతడు ఒకబాణం వేస్తూ నేను ఇబ్నే అరిఖా అని పలికినాడు. ఆ బాణము హజ్రత్ సఅద్ రజి భుజానికి ఉన్నటువంటి రక్త నాళానికి తగిలింది. ఫలితముగా వారు గాయపడ్డారు. ఆ సమయంలో హజ్రత్ సఅద్ రజి అల్లాహ్ తాలాతో ఈ విధముగా దుఆ చేశారు. ఓ అల్లాహ్! బనూ ఖురైజా వారి విషయంలో నేను సంతృప్తి చెందునంత వరకు నీవు నాకు మరణాన్ని ప్రసాదించకుము.

(అత్తభ్ఖాతుల్ కుబ్రా లి ఇబ్నే సఅద్ సంపుటి 3, పుట 325, సఅద్ బిన్ ముఆజ్ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ లిబ్నాన్ 1990).

మరల హజ్రత్ ఆయిషా రజి ఇలా ఉల్లేఖించారు: ఖందఖ్ యుద్ధంలో హజ్రత్ సఅద్ గాయపడ్డారు. ఖురైష్‌లకు చెందిన ఒక వ్యక్తి హబ్బాన్ బిన్ అరిఖా వారి భుజంపై బాణము వేశాడు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వారి కోసం మస్జిద్‌లో ఒక గుడారం వేయించారు. తద్వారా ప్రక్కనే ఉంటూ వారిని పరామర్శించ వచ్చునని భావించారు. హజ్రత్ ఆయిషా రజి మరల ఇలా తెల్పినారు: హజ్రత్ సఅద్ రజి గాయము మానిపోయి, స్వస్థత కల్గుచుండెను. ఆ సమయంలో వారు ఇలా దుఆ చేశారు: ఓ అల్లాహ్! నీ ప్రవక్తను తిరస్కరించి, వెడలగొట్టినటు వంటి ప్రజలకు వ్యతిరేకముగా నీ మార్గంలో జిహాద్ చేయడం కంటే మరేదియును నాకు ప్రియమైనది కాదనే విషయం నీకు తెలుసు. కావున ఓ అల్లాహ్! నీవు మా మధ్యలో మరియు వారి మధ్యలో ఇక యుద్ధాన్ని ముగించావని నేను భావిస్తున్నాను. ఒకవేళ ఖురైష్‌లతో చేయవలసిన యుద్ధాలలో ఏమైన మిగిలి యున్నచో వారితో పోరాడుటకు నాకు జీవితాన్ని ప్రసాదించుము. ఒకవేళ ఇంకా యుద్ధాలు కొనసాగవలసినవి ఉన్నచో నేను నీ మార్గంలో వారితో జిహాద్ చేయునంత వరకు నాకు జీవితాన్ని ప్రసాదించుము. ఒకవేళ నేను భావిస్తున్నట్లుగా మా మధ్యలో మరియు వారి మధ్యలో యుద్ధాలు ముగిసిపోయినచో నీవు నా ఈ గాయాన్ని తెరిచి ఆ గాయాన్ని నా అమరత్వానికి మూలం చేయుము. హజ్రత్ ఆయిషా రజి మరల ఇలా తెల్పినారు: ఆ రాత్రియే గాయం తెరుచుకుంది, అందులో నుండి రక్తం ప్రవహించడం ప్రారంభమైనది. మస్జిద్ నబ్వీలో బనూ ఘఫ్ఫార్ ప్రజలు కూడ గుడారాలు వేసుకొని ఉన్నారు. రక్తం కారుకుంటూ వారి వద్దకు చేరుకోగా వారు భయభ్రాంతులకు గురైనారు. అందుకు వారు ఓ ప్రజలారా! ఈ రక్తం ఎవరిది?. ఇది మీ నుండి మా వైపు వస్తున్నది అని అరిచారు. అందురు వెళ్ళి చూడగా హజ్రత్ సఅద్ రజి గాయం నుండి రక్తం కారుచున్నది. అలా కారడం వలనే చివరికి వారు మృతి చెందారు.

హజ్రత్ ఇబ్నే అబ్బాస్ ఇలా ఉల్లేఖించారు: హజ్రత్ సఅద్ బిన్ ముఆజ్ రజి గారి రక్తం కారుచుండగా, రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం లేచి వారి వద్దకు చేరుకున్నారు. వారిని హత్తుకున్నారు. రక్తం రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ముఖమునకు, గడ్డానికి అంటుకొనుచుండెను. ఏదో విధముగా హుజూర్ (స)కు రక్తం అంటకుంట ఉండడం కొరకు ప్రజలు ప్రయత్నిస్తున్నారు. అనగా రక్తం కారుచుండెను. కావున ఆ రక్తం హుజూర్ (స) అంటకుండ ఉండుటకు ప్రయత్నించారు. హుజూర్ (స) హజ్రత్ సఅద్ రజికు అతి దగ్గరగా వెళ్ళారు. చివరికి హజ్రత్ సఅద్ రజి మృతి చెందారు.

మరొక కథనములో ఇలా గలదు: హజ్రత్ సఅద్ రజి గాయము తెరుచుకున్న విషయం దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంకు తెలియగానే వారు (స) వెంటనే వారి వద్దకు చేరుకున్నారు. వారి తలను తమ ఒడిలో పెట్టుకున్నారు. అప్పటికే వారిని తెల్లటి దుప్పటితో కప్పిఉంచారు. ఆ తరువాత రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా దుఆ చేశారు: ఓ అల్లాహ్! సఅద్ రజి నీ మార్గంలో జిహాద్ చేశాడు. నీ ప్రవక్త సత్యతను బలపర్చాడు. అతనిపై ఉన్న బాధ్యతను అతడు నెరవేర్చాడు. ఏ విధముగానైతే నీవు పవిత్రుల ఆత్మను స్వీకరిస్తావో అదే విధముగా వీరి ఆత్మను కూడ స్వీకరించుము. అప్పటికి హజ్రత్ సఅద్ రజి లో కొద్దిగా ప్రాణం ఉండెను. చివరి క్షణాలలో ఉన్నాడు. హజ్రత్ సఅద్ రజి రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం పదాలను విని తన కన్నులు తెరిచి చూసెను. ఆపై ఇలా విన్నవించుకున్నారు. ఓ రసూలుల్లాహ్! మీకు సలాంలు. మీరు దేవుని ప్రవక్త అని నేను సాక్ష్యమి స్తున్నాను. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ సఅద్ రజి తలను తన ఒడిలో పెట్టుకుని కూర్చునందున సఅద్ రజి కుటుంబ సభ్యులు భయ పడిపోయారు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంతో అలా మాట్లాడినందుకు వారి కుటుంబ సభ్యులు భయపడ్డారు. హజ్రత్ సఅద్‌రజి కుటుంబీకులు వారి తల హుజూర్ (స) ఒడిలో చూసి భయపడ్డారు. అప్పుడు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెల్పినారు: ఈ సమయంలో ఈ ఇంట్లో ఉన్న వారందరి కంటే ఎక్కువ రెట్లుగా దేవదూతలు హజ్రత్ సఅద్ మృతి చెందునప్పుడు కూడ ఇక్కడే ఉండాలని నేను అల్లాహ్ తాలాతో కోరుచున్నాను. హుజూర్ (స) అలా దుఆ చేశారు. (అత్తభ్ఖాతుల్ కుబ్రా లి ఇబ్నే సఅద్, సంపుటి 3, పుట 325-326, సఅద్ బింం ముఆజ్, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ లిబ్నాన్ 1990)

హజ్రత్ అనస్ రజియల్లాహు తాలా అన్‌హు ఇలా ఉల్లేఖించారు: దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంకు అతి సున్నితమైన పట్టు రుమాలు బహుకరించబడింది. హుజూర్ (స) పట్టు వస్త్రాలను ధరించకూడదని తెల్పుచుండేవారు. కాని హుజూర్ (స) వద్ద ఆ వస్త్రమును చూసి ప్రజలు ఆశ్చర్యమునకు గురైనారు. హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెల్పినారు: ముహమ్మద్ ప్రాణాలు ఆధీనంలో ఉన్నటు వంటి దేవుని ప్రమాణం! సఅద్ బిన్ ముఆజ్ రజి యొక్క చేతి రుమాలు స్వర్గంలో ఇంతకన్న అందముగా ఉంటుంది. ఇది బుఖారికి చెందిన హదీస్.

(సహి బుఖారి, కితాబుల్ హదియా, హదీస్ 2615)

అనుచరులు హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం చేతిలో ఆ పట్టు వస్త్రమును చూసి బహుశా హుజూర్ (స) దానిని ఉపయోగిస్తున్నారా? అని భావించ సాగారు. ఎందుకనగా హుజూర్ (స) పట్టు వస్త్రము ధరించకూడదని తెలిపేవారు. కాని హుజూర్ (స) ఆ వస్త్రమును చూపిస్తూ ఉదాహరణ నిచ్చారు. మీరు ఈ వస్త్రాన్ని అదోలా చూస్తున్నారు. ఒక విధముగా చూసినచో ఆశ్చర్యానికి గురైనారు. మరొక హదీస్ ద్వారా తెలియునదేమనగా అనుచరులు ఆశ్చర్యానికి గురైనారని గలదు. ఇది ముస్లింకు చెందిన హదీస్. ఆ కథనము

ఈ విధముగా గలదు. హజ్రత్ బరాఅ రజి ఇలా ఉల్లేఖించారు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంకు ఒక పట్టు రుమాలును బహుకరించడం జరిగింది. ఆ రుమాలును గూర్చి అనుచరులు అడిగి తెలుసుకుంటూ దాని సున్నితత్వమును చూసి అశ్చర్యానికి గురైనారు. అందుకు హుజూర్ (స) " మీరు దీని సున్నితత్వమును చూసి ఆశ్చర్యపోతున్నారు. కాని నిశ్చయముగా స్వర్గంలో సఅద్ బిన్ ముఆజ్ రజి రుమాల్ ఇంత కన్న గొప్పగా, ఇంతకన్న సున్నితముగా ఉంటుంది" అని తెల్పినారు. (సహి ముస్లిం కితాబుల్ ఫజాయిల్ సహాబతి బాబు మిన్ ఫజలిలి సఅద్ బిన్ ముఆజ్ హదీస్ 2468).

హజ్రత్ జాబిర్ రజి ఇలా ఉల్లేఖించారు: నేను దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం తెల్పుచుండగా ఇలా విన్నాను. సఅద్ బిన్ ముఆజ్ రజి మృతి చెందినప్పుడు దైవ సింహాసం చలించి పోయినది. ఇది బుఖారి కథనము.

(సహి బుఖారి, కితాబుల్ మనాకిబుల్ అన్సారి, బాబ్ మనాకిబ్ సఅద్ బిన్ ముఆజ్ హదీస్ 3803)

ముస్లింలో ఈ విధముగా గలదు. హజ్రత్ అనస్ బిన్ మాలిక్ రజి ఇలా ఉల్లేఖించారు: దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ సఅద్ రజి జనాజను చూసి ఇతని మృతి వలన కరుణామయుడైన దైవ సింహాసనం చలించిపోయింది అని తెల్పినారు. (సహి ముస్లిం కితాబుల్ ఫజాయిల్ బాబ్ మిన్ ఫజాయిలి సఅద్ బిన్ ముఆజ్ హదీస్ 2467)

ఈ కథనాల వివరములు మరియు వారి కొద్ది విశ్లేషణను హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ గారు ఇలా తెల్పినారు: "ఔస్ తెగ ప్రధాన నాయకుడు హజ్రత్ సఅద్ బిన్ ముఆజ్‌కు ఖందఖ్ యుద్ధంలో మనికట్టు రక్త నాళానికి గాయమైనప్పుడు ఎంత చికిత్స చేసినను ఆ గాయము తగ్గిపోయేది కాదు. గాయం తగ్గినట్లు తగ్గి మళ్ళీ రక్తం కారుచుండేది. వారు ఎంతో మహోన్నతమైన అనుచరులు. పైగా ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం వారి చికిత్స విషయంలో చాలా శ్రద్ధ తీసుకొనుంటున్నారు. ఈ క్రమంలోనే హుజూర్ (స) ఖందఖ్ యుద్ధం నుండి తిరిగి వస్తున్నప్పుడు మస్జిద్ ప్రాంగణంలో ఒక గుడారము వేసి వారికి అందులో చికిత్స అందించమని ఆదేశించారు. ఫలితముగా వారిని రఫీదా అనబడే ఒక ముస్లిం మహిళ చికిత్స చేయు గుడారములో ఉంచారు. ఆ మహిళ అనారోగ్యంతో ఉన్నవారికి చికిత్స చేసేవారు. పైగా ఆ మహిళకు నర్సింగ్‌లో అనుభవం కూడ గలదు. అనగా ఆ గుడారము ప్రత్యేకించి అనారోగ్యముగా ఉన్నవారి కొరకు ఏర్పాటు చేయడం జరిగింది. సాధారణముగా మస్జిద్ ప్రాంగణంలో గుడారము వేసి గాయపడిన వారికి, అనారోగ్యముగా ఉన్నవారికి చికిత్స చేసేవారు. ఇంత పటిష్టమైన శ్రద్ధ కనబర్చినప్పటికి కూడ సఅద్ గాయం మాత్రం తగ్గిపోవడం లేదు. ఆ మధ్య కాలంలోనే బనూ ఖురైజా వారి ఘటన చోటు చేసుకుంది. దాని ఫలితముగా సఅద్‌కు అసాధరణమైన బాధను, ఇబ్బందిని ఎదుర్కొవలసి వచ్చింది. అలా వారు చాలా బలహీనులైనారు. ఆ రోజులలోనే ఒక రాత్రివేళ సఅద్ ఎంతో బాధతప్త హృదయంతో ఇలా దుఆ చేశారు. ఓ నా మిత్రుడా! నీ ప్రవక్తను తిరస్కరించి, వారిని వారి జన్మస్థలం నుండి వెళ్ళగొట్టిన జాతి వారితో నీ ధర్మ రక్షణకై జిహాద్ చేయాలనే ఆకాంక్ష నా మనస్సులో ఎంతగా నిండి ఉన్నదో నీకు తెలుసు. ఓనా నాయకుడా! నా దృష్టిలో ఖురైష్‌లకు మాకు జరుగవలసిన యుద్ధాలన్ని ముగిసిపోయాయి. కాని ఒకవేళ నీ దృష్టిలో ఇంకా ఏదైన యుద్ధం మిగిలియున్నచో నేను నీ మార్గంలో వారితో యుద్ధం చేయునంత వరకు నాకు జీవితాన్ని ప్రసాధించుము. ఒకవేళ వారితో మా యుద్ధాలన్ని ముగిసిపోయినచో ఇక నాకు జీవితంపై ఎలాంటి ఆశ లేదు. నన్ను అమరుడిని చేయునట్టి ఈ మరణాన్ని నాకు ప్రసాధించుము. మరల ఇలా వ్రాయబడింది. ఆ రాత్రియే సఅద్ గాయం మరల తెరుచుకుంది. గుడారము నుండి బయటి వరకు రక్తం కారింది. ఆ రక్తాన్ని చూసి ప్రజలు భయాందోళనతో గుడారములోకి వెళ్ళి చూడగా, సఅద్ రజి పరిస్థితి విషమంగా తయారైనది. చివరికి ఆ స్థితిలోనే సఅద్ తుది శ్వాస విడిచారు.

సఅద్ రజి మరణం ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంకు తీరని లోటును మిగిల్చింది. వాస్తవానికి ఆ కాలపు పరిస్థితులలో సఅద్ మరణం ముసల్మానులకు తీరని లోటుగానే మిగిలింది. అన్సార్‌లలో సఅద్‌కు సుమారుగా ముహాజిర్లకు చెందిన అబూబకర్ సిద్దీఖ్ రజియల్లాహు అన్‌హుకు ఉన్నటు వంటి గౌరవ మర్యాధలు, వైభవం ఉండేవి. స్వచ్ఛతలో, త్యాగాలలో, ఇస్లాం యొక్క సేవలో, రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం పట్ల గల ప్రేమలో ఎంత గొప్ప స్థానాన్ని పొందినారనగా చాలా తక్కువ మందికే అట్టి స్థానాలు లభిస్తాయి. వారి ప్రతి కదలికలో, మౌనంలో ఇస్లాం మరియు ఇస్లాం స్థాపకుల పట్ల ఉన్నటు వంటి ప్రేమయే వారి ఆత్మకు ఆహారం అనిపించేది. వారు ఒక తెగకు ప్రాధాన నాయకుడిగా ఉన్నప్పటికి వారి నడవడిక అన్సార్‌లలో ఎంతో అమోఘమైన ప్రభావాన్ని చూపించేది. ఇంత గొప్ప యోధ్యుడైన ఆధ్యాత్మిక కుమారుడి మరణం పట్ల ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంకు కల్గునట్టి బాధ సహజమైనదే. అయినా కూడ హుజూర్ (స) ఎంతో సహనాన్ని ప్రదర్శించారు. దేవుని నిర్ణయం ముందు విధేయత మరియు ప్రీతితో కూడిన ఆమోధంను తెల్పుచూ తలను వంచారు.

సఅద్ రజి జనాజను తీసువెళ్ళుచున్నప్పుడు సఅద్ రజి వృద్ధ తల్లి సఅద్ రజి మీద ఉన్నటు వంటి ప్రేమతో గట్టిగా ఏడవసాగింది. అలా ఏడుస్తూనే ఆకాలపు ఆచారము మేరకు సఅద్ రజి గొప్పతనాన్ని గుర్తుచేయడం జరిగింది. వాస్తవానికి ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా ఏడవడంను ఇష్టపడేవారు కాదు. కాని హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆ ఏడుపును మరియు వారి గొప్పతనాన్ని గుర్తు చేయు అరుపులను విని ఇలా అరుస్తూ ఏడిచే వారు తప్పుగా మృతుల గొప్పదనాన్ని చెప్పుతుంటారు కాని సఅద్ రజి తల్లి మాత్రం అన్ని నిజాలే చెప్పుతుంది అని తెల్పినారు. అనగా ఆమే చెబుతున్న ప్రత్యేకతలన్ని సఅద్‌లో ఉన్నాయి. ఆ తరువాత ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం జనాజ నమాజ్ చదువించారు, వారిని సమాధి చేయుటకు స్వయముగా అక్కడి చేరుకున్నారు. సమాధి పూర్తి అయ్యేంత వరకు అక్కడే ఉన్నారు. చివరికి దుఆ చేయించిన తరువాత అక్కడి నుండి బయలు దేరి వచ్చారు.

బహుశా ఆ సమయంలో గాని లేదా మరొక సందర్భములోనైన కావచ్చును హుజూర్ (స) ఇలా తెల్పినారు. ఇహ్‌తజ్జ అర్షుఅ్రహ్మాని లి మౌతి సఅదిన్ అనగా సఅద్ రజి మరణం వలన కరుణామయుడైన దేవుని సింహాసనం ఊగిసలాడింది. మరి కొందరు మాత్రం చలించిపోయింది. కంపించిపోయిందని అనువాదించారు. హుజూర్ (స) ఇలా తెల్పినారు: ఊగిసలాడింది. అనగా పరలోకములో దేవుని కరుణా సంతోషంతో సఅద్ రజి ఆత్మను ఆహ్వానించింది. ఇది సింహాసనం ఊగిసలాడింది అనేదానికి అర్థం. కొంత కాలం తరువాత ఒక చోట నుండి హుజూర్ (స)కు ఒక పట్టు దుప్పటి బహుమానంగా రాగా, కొందరు అనుచరులు దాని సున్నితత్వమును, మృదుత్వంను చూసి చాలా ఆశ్చర్యంతో దానిని గూర్చి చర్చించుకోసాగారు. దానిని ఒక అద్భుతముగా భావించారు. అందుకు హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం అనుచరులతో " మీరు దీని సున్నితత్వంను చూసి ఆశ్చర్యపోతున్నారు. దేవుని ప్రమాణం! స్వర్గంలో సఅద్ దుప్పటి ఇంత కన్న సున్నితముగా ఇంత కన్న మృదువుగా ఉంటుంది." అని తెలిపారు. ( సీరత్ ఖాతమున్నబీయ్యీన్ (స) రచయిత హజ్రత్ సాహెబ్జాదా మిర్జా బషీర్ అహ్మద్ రజి ఎం.ఏ పుటి 613-614).

ఇంతకు ముందు ప్రస్తావించబడిన ముస్లిం మరియు బుఖారి అహదీస్‌లలో రుమాలు అని పేర్కొనడం జరిగింది. కాని ఇక్కడ హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ గారు దుప్పటి అని అనువాదం చేశారు. మొత్తానికి అరబిలో ఉచ్చరించబడిన పదాలను చూసినచో దుప్పటి అనే అర్థం కూడ వస్తుంది.

హజ్రత్ సఅద్ రజి తల్లి సఅద్‌పై ఉన్న బెంగతో ఏడుస్తూ ఈ పద్యాన్ని చదివింది.

వైలున్ ఉమ్మి సఅదిన్ సఅదఅ బరాఅతన్ వ నజ్‌దా
బఅద అయాదిన్ లహు వ మజ్‌దా
ముఖద్దమన్ సద్ద బిహి మసద్ద

సఅద్ తల్లికి సఅద్ వెళ్ళిపోవడంపై విచారం గలదు. అతడు శైర్యవంతుడు, విజ్ఞానవంతుడు , ధైర్యసహాసలకు, మంచితనానికి ప్రతీక. అంత గొప్ప వీరుడిని గూర్చి ఏం చెప్పగలము. అతడు అన్ని సమస్యలను దూరం చేయు నాయకుడు. అందుకు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా అన్నారు.

కుల్లుల్ బవాకి యక్‌జిబ్‌నా ఇల్లా ఉమ్మ సఅదిన్.

ఎవరైన మృతి చెందినచో ఏడ్చేవారు అబద్ధాలు పలుకుతారు. అనవసరంగా కల్పితాలు పలుకుతుంటారు. కాని సఅద్ రజి తల్లి మాత్రం అలా కాదు. అత్తబ్ఖాతుల్ కుబ్రాకు చెందినది ఈ కథనం.

(అత్తబ్ఖాతుల్ కుబ్రా లి ఇబ్నే సఅద్ సంపుటి 3, పుట 328, సఅద్ బిన్ ముఆజ్ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ లిబ్నాన్ 1990).

హజ్రత్ సఅద్ రజి ఆరోగ్యవంతమైన శరీరంను కల్గినవారు. అయినా కూడ వారి జనాజను మేము మోస్తున్నప్పుడు సఅద్ రజి వలే అంత తెలికగా మరొకరు ఉన్నట్లుగా అనిపించలేదు. దీని వలన కొందరు బనూ ఖురైజా వారికి అలా తీర్పు చెప్పడం వలన ఇలా జరిగింది అని చెప్పుకోవడం ప్రారంభించారు. అనగా తప్పుడు విషయాలను వ్యాపింప జేయుటకు ప్రయత్నించారు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంకు ఈ విషయమును గూర్చి తెలియజేయగా హుజూర్ (స) ఇలా తెల్పినారు: నా ప్రాణాలు ఎవరి హస్తములో ఉన్నవో అతనిపై ప్రమాణం చేసి చెబుతున్నాను. సఅద్ రజి జనాజ మీకు తెలికగా అనిపించుటకు గల కారణమేమనగా, వారి జనాజను దేవదూతలు మోస్తున్నారు. మరొక కథనము ప్రకారం రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెల్పినారు: 70వేల దేవదూతలు సఅద్ బిన్ ముఆజ్ జనాజలో పాల్గొన్నారు. ఇప్పటి వరకు అలా ఎవరి కోసం వారు పాల్గొనలేదు.

(అత్తబ్ఖాతుల్ కుబ్రా లి ఇబ్నే సఅద్ సంపుటి 3, పుట 328, సఅద్ బిన్ ముఆజ్ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ లిబ్నాన్ 1990) ( ఉసదుల్ ఘాబా ఫి మఅరుఫతుస్సహాబ సంపుటి 2, పుట 464, సఅద్ బిన్ ముఆజ్ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ లిబ్నాన్ 2003).

హజ్రత్ ఆయిషా రజియల్లాహు తాలా అన్‌హా ఇలా ఉల్లేఖించారు: రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ సఅద్ బిన్ ముఆజ్ జనాజ ముందు వడివడిగా నడవడంను చూశాను. (అత్తబ్ఖాతుల్ కుబ్రా లి ఇబ్నే సఅద్ సంపుటి 3, పుట 329, సఅద్ బిన్ ముఆజ్, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 1990)

హజ్రత్ అబూ సయీద్ ఖుద్రీ రజి ఇలా ఉల్లేఖించారు: జన్నతుల్ బఖీలో హజ్రత్ సఅద్ బిన్ ముఆజ్ రజి కొరకు సమాధిని త్రవ్విన వారిలో నేను కూడ ఒకరిని. మేము ఏ భాగంలో మట్టిని త్రవ్విన కూడ కస్తూరి వంటి సువాసన వచ్చేది. అలా మేము సమాధికి సరిపడునంత లోతును త్రవ్వినాము. అప్పుడు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం అక్కడి వచ్చారు. హజ్రత్ సఅద్ రజి జనాజను సమాధి ప్రక్కన దించారు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం జనాజ నమాజ్‌ను చదువించారు. కథకుడు ఇలా తెల్పినాడు. జన్నతుల్ బఖీ మొత్తం నిండునట్లుగా ప్రజలు పాల్గొన్నారు. (అత్తబ్ఖాతుల్ కుబ్రా లి ఇబ్నే సఅద్ సంపుటి 3, పుట 329–330, సఅద్ బిన్ ముఆజ్, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 1990),

అబ్దుర్రహ్మాన్ బిన్ జాబిర్ రజి తన తండ్రి ఆధారముగా ఇలా ఉల్లేఖించాడు. హజ్రత్ సఅద్ రజి సమాధి సిద్దమైన తరువాత నలుగురు వ్యక్తులు హారిస్ బిన్ ఔస్ రజి, ఉసయ్యద్ బిన్ హుజైర్ రజి, అబూ నాయిలా, సుల్తాన్ బిన్ సలామ రజి, సల్మా బిన్ సలామత్ బిన్ వఖష్ రజిలు సఅద్ సమాధిలోకి దిగారు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ సఅద్ రజి కాళ్ళవైపు నిలబడి యున్నారు. హజ్రత్ సఅద్ రజిను సమాధిలోకి దించినప్పుడు హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం ముఖములో మార్పు చోటు చేసుకుంది. హుజూర్ (స) మూడు సార్లు సుబ్‌హానల్లాహ్ అని పలికారు. హుజూర్ (స)తో పాటు అనుచరులు కూడ మూడు సార్లు సబ్‌హానల్లాహ్ అని పలికారు. ఫలితముగా జన్నతుల్ బఖీ మారు మ్రోగింది. ఆ తరువాత రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం మూడు సార్లు అల్లాహ్ అక్బర్ అని పలికారు. హుజూర్ (స)తో పాటు అనుచరులు కూడ అల్లాహ్ అక్బర్ అని పలికారు. ఫలితముగా జన్నతుల్ బఖీ మరల మారుమ్రోగింది. తరువాత అనుచరులు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంతో ఓ రసూలుల్లాహ్! సల్లల్లాహు అలైహి వసల్లం మేము మీ ముఖములో మార్పును గమనించాము. పైగా మీరు మూడు సార్లు సుబ్‌హానల్లాహ్ అని పలికారు. అందుకు గల కారణం ఏమిటో తెలుసుకోవచ్చా? అని అడిగారు. అందుకు హుజూర్ (స) ఇలా సమాధాన మిచ్చారు. సఅద్ రజి విషయంలో సమాధి ఇరుకుగా ఏర్పడింది. వారు ఒత్తిడికి గురయ్యారు. ఒకవేళ ఎవరికైన మోక్షం లభించదలచినచో సఅద్‌కు తప్పకుండా అట్టి ఒత్తిడి నుండి మోక్షము లభిస్తుంది. కావున అల్లాహ్ తాలా వారి కొరకు సమాధిని విశాలంగా చేశాడు. (అత్తబ్ఖాతుల్ కుబ్రా లి ఇబ్నే సఅద్ సంపుటి 3, పుట 330, సఅద్ బిన్ ముఆజ్, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ లిబ్నాన్ 1990).

ముసవ్విర్ బిన్ రిఫాఅ ఖుర్జి రజిఇలా ఉల్లేఖించారు: హజ్రత్ సఅద్ బిన్ ముఆజ్ రజి తల్లి వారిని సమాధిలో దించుటకు వచ్చింది. అనుచరులు వారిని వెనుకకు పంపించారు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వారికి అనుమతి నిచ్చారు. వారు వచ్చారు. వారి సమాధిపై ఇటుకలు మరియు మట్టి వేయడానికి ముందు సఅద్ రజిను సమాధిలో చూసి నీవు అల్లాహ్ సన్నిదిలో ఉన్నావు అనే నమ్మకం నాకు ఉంది అని పలికారు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం సఅద్ రజి సమాధిని వారి తల్లికి చూపించి ఒక ప్రక్కకు కూర్చోబెట్టారు. ముసల్మానులు వారి సమాధిపై మట్టి వేసి సమానం చేశారు. ఆపై నీళ్ళు చల్లారు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం సఅద్ రజి సమాధి వద్దకు వచ్చి కొద్ది సేపు నిల్చున్నారు. ఆపై దుఆ చేయించి అక్కడి నుండి ఇంటికి వచ్చారు.

హజ్రత్ ఆయిషా రజియల్లాహ్ తాలా అన్‌హా మరల ఇలా తెల్పినారు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం మరియు హుజూర్ (స) ఇద్దరు మిత్రులు హజ్రత్ అబూబకర్ రజి మరియు హజ్రత్ ఉమర్ రజిలతో పాటు హజ్రత్ సఅద్ బిన్ ముఆజ్ రజి మరణం వలన ముసల్మానులకు కల్గినంత బాధ మరెవరి మరణం వలన కలుగలేదు. హజ్రత్ సఅద్ బిన్ ముఆజ్ రజి మృతి చెందినప్పుడు వారి వయస్సు 37 సంవత్సరాలు మాత్రమే. (అత్తబ్ఖాతుల్ కుబ్రా లి ఇబ్నే సఅద్, సంపుటి 3, పుట 330–331, సఅద్ బిన్ ముఆజ్, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ లిబ్నాన్ 1990)

రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ సఅద్ బిన్ ముఆజ్ రజి గారి తల్లితో ఇలా అన్నారు. నీ బాధ తీరిపోదా?. నీ కన్నీళ్ళు ఆగిపోవా?. ఎందుకనగా అల్లాహ్ తాలా నీ కుమారుడిని చూసి నవ్వడం మొదటిసారి. నీ కుమారుడి కోసం దైవ సింహాసనమే చలించిపోయింది. (అత్తబ్ఖాతుల్ కుబ్రా లి ఇబ్నే సఅద్ సంపుటి 3, పుట 332, సఅద్ బిన్ ముఆజ్ , దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ లిబ్నాన్ 1990)

రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ సఅద్‌ను సమాధి చేసి తిరిగి వస్తున్నప్పుడు వచ్చిన కన్నీళ్ళతో హుజూర్ (స) గడ్డము తడిసి పోయింది. (ఉసదుల్ ఘాబా ఫి మఅరుఫతుస్సహాబ సంపుటి 2, పుట 463, సఅద్ బిన్ ముఆజ్ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ లిబ్నాన్ 2003).

హజ్రత్ సఅద్ రజి ఇలా తెల్పినారు:. నేను చాలా బలహీనుడిని. మరొక కథనములో సఅద్ రజిను గూర్చి ఇలా గలదు. నిశ్చయముగా నేను బలహీనుడిని. కాని మూడు విషయాలలో నేను పటిష్టతను కల్గి ఉన్నాను. వారు తమను గూర్చి తెల్పినట్టి విషయాలను తెలుపడం జరుగుతుంది. నేను చాలా బలహీన మానవుడిని. అయినా కూడ మూడు విషయాలలో నేను బలంగా ఉన్నాయి. వాటిపై నేను ఆచరిస్తుంటాను. మొదటి విషయమేమనగా, నేను రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వస్లలం ద్వారా విన్న ప్రతి విషయంను సత్యముగా భావించాను. అందులో ఎలాంటి సంశయానికి గురి కాలేదు.

రెండవ విషయమేమనగా నేను నా నమాజ్‌లో నమాజ్ పూర్తి అయ్యేంత వరకు నమాజ్ ఆలోచనలు తప్ప మరే ఆలోచనలు రానివ్వలేదు. ఎంతో శ్రద్ధతో నమాజ్ సల్పేవారు. మూడవ విషయం ఏమిటనగా ఎవరి జనాజ ఎదురైనను అతడిని నేనుగా భావించి అతడిని ఏమి అడుగుతున్నారు? అతడు ఏం సమాధనం చెప్పుతున్నాడు అని ఆలోచించేవాడిని. ఒక విధముగా చూసినచో ప్రశ్నలు నన్నే అడుగుతున్నారు అని ఆలోచించేవాడిని. అనగా పరలోక చింతన ఉండేది. (మజ్మఅతుల్ జవాఇద్ కితాబుల్ మనాకిబ్ బాబ్ మా జాఅ ఫి ఉసైద్ బిన్ హుజైర్ హదీస్ 15689, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 2001)

హజ్రత్ ఆయిషా రజి రజియల్లాహ్ తాలా అన్‌హా ఇలా ఉల్లేఖించారు: అన్సార్‌కు చెందిన ముగ్గురు వ్యక్తులు గలరు. వారందరు బనూ అబ్దుల్ అష్‌ల్‌కు చెందినవారు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం తరువాత ఏ ఒక్కరు కూడ ఈ ముగ్గురిపై ఎవరికి ప్రధాన్యతను ఇచ్చేవారు కాదు. ఆ ముగ్గురు వ్యక్తులు హజ్రత్ సఅద్ బిన్ ముఆజ రజ్, హజ్రత్ ఉసయ్యద్ బిన్ హుజైర్, రజి, హజ్రత్ ఉబాదహ్ బిన్ బిషర్ రజిలు. (అల్ అసాబ ఫిత్తమీజిస్సహాబ లి ఇబ్నే హజర్ ఉస్కలాని సంపుటి 3, పుట 71, సఅద్ బిన్ ముఆజ్, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ లిబ్నాన్ 1995).

ప్రస్తావించబడు మరొక అనుచరుడి పేరు హజ్రత్ సఅద్ బిన్ అబీ వఖాస్ రజి . హజ్రత్ సఅద్ రజి ను అబూ ఇస్‌హాఖ్ అని కూడ పిలిచేవారు. వారి తండ్రి పేరు మాలిక్ బిన్ అహైబ్ కాగా మరి కొన్ని కథనాలలో మాలిక్ బిన్ వహైబ్ అని పేర్కొనడం జరిగింది. వారి తండ్రి గారు అబూ వఖాస్ అనే పేరుతో గుర్తింపు పొందారు. అందుకే ఈ అనుచరుడి పేరు సఅద్ బిన్ అబీ వఖాస్ అని పిలుచుకోవడం జరుగుతుంది. వీరి తల్లి గారి పేరు హమ్నా బిన్త్ సుఫ్యాన్. (అల్ ఇస్తియాబ్ ఫి మఅరుఫతు స్సహాబ సంపుటి 2, పుట 606-607, దారుల్ జీల్ బెహ్‌రూత్) ( అత్తబ్ఖాతుల్ కుబ్రా లి ఇబ్నే సఅద్ సంపుటి 3, పుట 101, సఅద్ బిన్ అబీ వఖాస్, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ లిబ్నాన్ 1990)

హజ్రత్ సఅద్ బిన్ అబీ వఖాస్ రజి ఖురైష్‌కు చెందిన బనూ జహ్‌రహ్ తెగకు చెందిన వారు. (సీరత్ ఖాతమున్నబీయ్యీన్, రచయిత హజ్రత్ సాహెబ్జాదాహ్ మిర్జా బషీర్ అహ్మద్ ఎం.ఏ పుట 123) (సీరత్ ఇబ్నే హష్షామ్ సంపుటి 1, పుట 680-681, బనీ జుహ్‌ర, మక్తబ ముస్తఫా అల్‌బాబిల్ హల్బి వ అవ్‌లాదహు మసర్ 1955).

రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం తమ జీవితంలో స్వర్గపు శుభవార్తనిచ్చిన 10 మంది అనుచరులలో హజ్రత్ సఅద్ బిన్ అబీ వఖాస్ రజి కూడ ఒకరు. ఈ అనుచరులనే అష్రా ముబష్షిరా అని పిలుస్తుంటారు. హజ్రత్ సఅద్ బిన్ వఖాస్ రజి వారందరిలో చివరిగా మృతి చెందారు.

( అల్ అసాబ ఫిత్తమీజ్ స్సహాబ సంపుటి 2, పుట 324, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ లిబ్నాన్ 2001)

వీరందరు ముహాజిర్ అనుచరులు మరియు అష్రా ముబష్షిరులు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం మృతి చెందు సమయంలో వీరందరి పట్ల సంతృప్తిని వ్యక్త పరిచారు.

హజ్రత్ సఅద్ బిన్ అబీ వఖాస్ రజి తాను విశ్వసించిన విషయంను గూర్చి ఇలా తెల్పుచున్నారు. నేను ఇస్లాంను స్వీకరించిన రోజు వరకు మరెవరు కూడ ఇస్లాంను స్వీకరించలేదు. అలా నేను ఏడు రోజుల వరకు వేచి యున్నాను. పరిస్థితి ఎలా ఉండెననగా, నేను ముసల్మానులలో మూడవ భాగంను. (సహి బుఖారి కితాబుల్ ఫజాయిల్ అస్‌హాబు న్నబి సల్లల్లాహు అలైహి వసల్లం బాబ్ మనాకిబ్ సఅద్ బిన్ అబి వఖాస్ రజి, హదీస్ సంఖ్య 3727) ( సహి బుఖారి కితాబుల్ మనాకిబ్ అన్సార్ బాబ్ ఇస్లాం సఅద్ హదీస్ సంఖ్య 3858).

అనగా ముడవ వ్యక్తిని. వారు తెల్పునదేమనగా, నమాజ్ ఫర్జ్ గావించబడుటకు ముందే వారు ఇస్లాంను స్వీకరించారు. (ఉసదుల్ ఘాబా ఫి మాఅరుఫతుస్సహాబ సంపుటి 2, పుట 453, సఅద్ బిన్ మాలిక్, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ లిబ్నాన్ 2003).

హజ్రత్ సఅద్ రజి ఇస్లాంను స్వీకరించిన విషయంను గూర్చి వారి కుమార్తే ఇలా తెల్పినది: హజ్రత్ సఅద్ రజి నాతో ఇలా అన్నారు. నేను ఒక స్వప్నాన్ని చూశాను. అందులో పూర్తిగా అంధాకారమే. నాకు ఏమి కనిపించడం లేదు. ఒక్కసారిగా చంద్రుడు వెన్నలను విరజిమ్మడంను చూశాను. నేను అటువైపు నడవడం ప్రారంభించాను. అక్కడ ఏం చూశాననగా, నా కంటే ముందు జైద్ బిన్ హారిస్ రజి, హజ్రత్ అలీ రజి , హజ్రత్ అబూబకర్ రజి చంద్రుడి వైపు వెళ్ళడంను నేను చూశాను. మీరు ఎప్పుడు చేరుకున్నారు? అని నేను వారిని అడుగగా, మేము ఇప్పుడిప్పుడే చేరుకున్నాము అని సమాధాన మిచ్చారు. హజ్రత్ సఅద్ రజి మరల ఇలా తెల్పినారు:. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం గోప్యముగా ప్రజలను ఇస్లాం వైపు ఆహ్వానిస్తున్నట్లు నాకు తెలిసింది. కావున నేను షుఅబే అజియాద్ చేరుకొని హుజూర్ (స)ను కలుసుకున్నాను. మక్కాలోని సఫా పర్వతం ప్రక్కనే ఉన్నటు వంటి ప్రాంతం పేరు అజియాద్. అక్కడే రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం మేకలను కాసేవారు. హుజూర్ (స) అసర్ నమాజ్ చదువుకొని బయటికి వస్తుండగా నేను చేరుకున్నాను. అక్కడే బైఅత్ చేసి ముసల్మానుడనయ్యాను. (ఉసదుల్ ఘాబా ఫి మఅరుఫతుస్సహాబ, సంపుటి 2, పుట 455, సఅద్ బన్ మాలిక్, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ లిబ్నాన్ 2003) ( రోషన్ సితారే రచయిత గులాం బారి సైఫ్ గారు , సంపుటి 2, పుట 63-64) (ఫ్రాంగ్ సీరత్ పుట 30, జవార్ అకాడమి కరాచి 2003).

హజ్రత్ సఅద్ రజి గారి కుమార్తే ఆయిషా బిన్తె సఅద్ రజి ఇలా ఉల్లేఖించారు: నా తండ్రి ఇలా తెల్పుచుండగా నేను విన్నాను. నేను 17 సంవత్సరాల వయస్సులో ఇస్లాంను స్వీకరించాను. మరి కొన్ని కథనాలలో వారు 19 సంవత్సరాల వయస్సులో విశ్వసించినట్లు గలదు. (అత్తబ్ఖాతుల్ కుబ్రా లి ఇబ్నే సఅద్ సంపుటి 3, పుట 103, సఅద్ బిన్ అబి వఖాస్, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ లిబ్నాన్ 1990).

మొట్ట మొదట ఇస్లాంను స్వీకరించిన వారిలో హజ్రత్ అబూబకర్ రజి ప్రచారం వలన 5గురు వ్యక్తులు ఇస్లాంను స్వీకరించారు. వారు ఇస్లాంలో గొప్ప అనుచరులుగా, ఉన్నత స్థాయి గల అనుచరులుగా పరిగణించ బడ్డారు. వారిలో మూడవ అనుచరులు హజ్రత్ సఅద్ బిన్ అబి వఖాస్ రజి అప్పటికి వారు నిండు యవ్వనంలో ఉన్నారు. సీరత్ ఖాతమున్నబీయ్యీన్‌లో విషయం పేర్కొనగా సేకరించడం జరిగింది. అప్పటికి వారు పూర్తిగా యవ్వనంలో ఉన్నారు. అనగా వారు అప్పటికి 19 సంవత్సరాల వయస్సులో ఉన్నారు. వీరు బనూ జహ్‌రహ్ తెగకు చెందిన వారు. ఎంతో గొప్ప ధీరుడు, శూరుడు. హజ్రత్ ఉమర్ రజి కాలంలో ఇరాక్‌ను వీరి నాయకత్వంలోనే జయించడం జరిగింది. అమీరే ముఆవియా కాలంలో వీరుమృతి చెందారు. (సీరత్ ఖాతమున్నబీయ్యీన్ రచయిత హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ రజి గారు

**ఇమామ్ వాఖ్యములు**

**"ముస్లిములు పవిత్ర ఖుర్‌ఆన్‌ను సంపూర్ణముగా ఆచరించనంత వరకు వారెలాంటి అభివృద్ధి సా ధించరు"**
**(మల్ఫూజాత్ సంపుటి 4 పుట 379)**

దుఆ ఆశించువారు: ***Darga sb, jamat AhmadiyyaVizag (A.P)***

**ఇమామ్ వాఖ్యములు**

**"ఇస్లాం నిజమైన విజ్ఞానమును ప్రసా దించును. తద్వారా మానవుని నేర జీవితము మృతి చెందును"**
**(మల్ఫూజాత్ సంపుటి 4 పుట 344)**

దుఆ ఆశించువారు: ***Muhammad Nazeer Ahmad sb, Ameer Zila warangal, (Telangana)***

ఎం.ఏ , పుట 122-123)

హజ్రత్ సఅద్ బిన్ అబీ వఖాస్ రజి గారు దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం గారి అనేక కథనాలను తెలియ జేశారు. (అల్ అసాబ ఫిత్తమీజ్ స్సహాబ సంపుటి 2, పుట 324, దారుల్ ఫికర్ బెహ్రూత్ లిబ్నాన్ 2001)

హజ్రత్ సఅద్ రజి కుమారుడు ముస్అబ్ ఇలా తెల్పినారు. నా తండ్రి సఅద్ రజి గారు నాకు ఇలా తెల్పినారు: నా తల్లి అనగా సఅద్ తల్లి నేను నా ధర్మమును అనగా ఇస్లాంను వీడనంత వరకు నాతో మాట్లాడనుఅని ప్రమాణం చేసింది. అలా ఆమే ఏం తినేది కాదు, ఏం త్రాగేది కాదు. నా తల్లి నన్ను ఇలా ప్రశ్నించేది. నీ ధర్మములో అల్లాహ్ తాలా మీ తల్లిదండ్రులతో మంచిగా వ్యవహరించుము అని ఆదేశించాడు కదా!. అనగా మీ ధర్మములో మీ తల్లిదండ్రులు చెప్పినట్లు వినుము అని ఆదేశించడం జరిగింది కదా! కావున నేను నీ తల్లిగా చెబుతున్నాను. నీవు ఆ ధర్మమును వదిలి వేయుము. నేను చెప్పినట్లు నడుచుకొమ్ము అని నాకు నచ్చజెప్పడానికి ప్రయత్నించింది. కథకుడు ఇలా తెలిపెను. మూడు రోజుల వరకు ఆమే అలానే పట్టు పట్టి కూర్చున్నది. అలా చివరికి బలహీనత వలన స్పృహ తప్పి పడిపోయింది. అప్పుడు అమ్మార అనబడే వారి కుమారుడు ఆమేపై నీళ్ళు చల్లి ఆ తరువాత ఆమేకు మంచి నీటిని త్రాగించారు. అలా ఆమేకు స్పృహ రాగానే సఅద్ రజిను శపించడం మొదలు పెట్టింది. అప్పుడు వైభవోపేతుడైన అల్లాహ్ తాలా పవిత్ర ఖుర్ఆన్‌లో ఈ సూక్తిని అవతరింపజేశాడు.

వ వస్సయినల్ ఇన్సాన బి వాలిదైహి హుస్నా (అన్కబూత్:9)

అనగా: మేము మానవుడిని వారి తల్లిదండ్రుల హక్కుల విషయంలో ఉపకార దృక్పథంతో నడుచుకొమ్మని ఆదేశించాము.

వ వస్సయినల్ ఇన్సాన బి వాలిదైహి హుస్నా. ఇది అన్ కబూత్‌కు చెందిన సూక్తి. మరల లుక్మాన్ కు చెందిన అధ్యాయంలో ఈ విధముగా గలదు. వ ఇన్ జాహదక అలా అన్ తుష్రిక బి (లుఖ్మాన్ :16) అనగా ఒకవేళ వారు ఇరువురు నాకు సాటిగా మరోఆరాధ్యుడి వైపు ఒత్తిడి చేసినచో వారి పట్ల విధేయత చూపకుము. వ ఇన్ జాహదక అలా అన్ తుష్రిక బి అనగా ఒకవేళ వారు నాకు సాటిగా మరొక ఆరాధ్యుడిని ఏర్పాటు చేసినచో వారిని అనుసరించకుము. మరల ఆ సూక్తిలోనే ఈ విధముగా గలదు. వసాహిబ్ హుమ ఫిద్దునియా మఅరుఫా (లుఖ్మాన్ :16) అనగా ఆ ఇరువురితో ప్రాపంచిక పరంగా సంబంధాలను కొనసాగించుము. వారితో అనుబంధమును కొనసాగిస్తూ వారికి మంచి చేయుము. (సహి ముస్లిం, కితాబుల్ ఫజాయిల్ స్సహాబ, బాబ్ ఫజల్ సఅద్ బిన్ అబీ వఖాస్ , హదీస్ 1748).

ఒకవేళ వారు అన్యారాధన వైపు పిలుచుచున్నచో వారిని అనుసరించకుము. ఈ సూక్తిలో ఈ విషయంను గూర్చి వివరముగా గలదు. మొత్తానికి ప్రాపంచిక పరముగా వారితో అనుబంధాన్ని కొనసాగించుము. వ సాహిబు హుమా ఫి ద్దునియా మఅరుఫన్ వారితో చక్కగా వ్యవహరించుము, వారికి మంచి చేయుము అని గలదు.

పైన పేర్కొన్న కథనము ముస్లింకు చెందినది. ఇప్పుడు సీరత్ లో ఉన్న దానిని అనుసరించి తెలుపుదును. హజ్రత్ సఅద్ బిన్ అబీ వఖాస్ రజి ఇలా ఉల్లేఖించారు. నేను నా తల్లిని అమితముగా ప్రేమించేవాడిని. పైన పేర్కొన్న కథనము ముస్లింకు చెందినది. మరల సీరత్‌లో ఈ విధముగా పేర్కొనబడింది. హజ్రత్ సఅద్ బిన్ అబి వఖాస్ రజి ఇలా తెల్పుచున్నారు. నేను నా తల్లిని చాలా ఎక్కువగా ప్రేమించే వాడిని. కాని నేను ఇస్లాంను

**ఇమామ్ వాఖ్యములు**

**"ముస్లిములు పవిత్ర ఖుర్ఆన్‌ను సంపూర్ణముగా ఆచరించనంత వరకు వారెలాంటి అభివృద్ధి సా ధించరు"**

(eT ÖÎÔ²ÔYd¥| Ŭ ì4 | Ŭ 379)

**SUFI AHMAD Sb. Jama'at Ahmadiyya Penugonda, Dist: West Godawari (Andhra Pradesh)**

స్వీకరించిన తరువాత నా తల్లి నీవు ఏ మతాన్ని ఎంచుకున్నావు? నీవు ఆ క్రొత్త మతాన్ని వదిలి వేయుము, లేనిచో నేను ఏమి తినను, ఏమి త్రాగను, ఇలాగే ఉండి చనిపోతాను అని పట్టుబట్టి కూర్చున్నది. హజ్రత్ సఅద్ రజి ఇలా తెల్పినారు: అందుకు నేను నా తల్లితో ఇలా అన్నాను ఓ నా ప్రియమైన తల్లి! నీవు అలా చేయకుము. ఎందుకనగా నేను నా మతాన్ని వదిలి పెట్టుటకు సిద్ధముగా లేను. హజ్రత్ సఅద్ రజి మరల ఇలా తెల్పినారు. ఒక రోజు, ఒక రాత్రి వరకు నా తల్లి ఏమి తినలేదు, ఏమి త్రాగలేదు. అలా వారి పరిస్థితి కష్టముగా మారుతుండెను. అప్పుడు నేను మరల దేవుని ప్రమాణం! ఒకవేళ నీకు వెయ్యి ప్రాణాలు ఉన్నప్పటికి అవి ఒక్కొక్కటిగా ప్రాణాలు విడుసున్నప్పటికి నేను మాత్రం నా మతాన్ని వీడను అని చెప్పాను. అలా వారి తల్లి వారి ఈ పట్టుదలను చూసి తినడం, త్రాగడం మొదలు పెట్టింది. ఆ సమయంలో అల్లాహ్ తాలా ఈ సూక్తిని అవతరింప జేశాడు. వ ఇన్ జాహదక అలా అన్ తుష్రిక బి మా లైస లక బి ఇల్మున్ ఫలా తుతీహుమా వసాహిబ్ హుమా ఫిద్దునియా మఅరుఫన్ (లుఖ్మాన్ :16) అనగా ఒకవేళ వారు ఇరువురు నీతో మరొకరిని నాకు సమానంగా ఆరాధించమని వాగ్వివాదం చేసినచో అట్టి ఆరాధన గూర్చి నీకు ఏమియు తెలియకున్నను. మా లైస లక బిహి ఇల్మున్ ఎలాంటి అవగాహన లేకున్నచో ఫలా తుతిఇ హుమా నీవు వారి ఇరువురి మాటలను నమ్మకుము. కాని ప్రాపంచిక పరంగా వారితో సత్సంబంధాలు కొనసాగించుము. వారికి మంచి చేయుము. (ఉసదుల్ ఘాబా ఫి మఅరుఫతు స్సహాబ సంపుటి 2, పుట 455, సఅద్ బిన్ మాలిక్ , దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ లిబ్నాన్ 2003).

రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ సఅద్‌ను రజి మామ అని పిలిచే వారు. (అస్హాబ్ బదర్ ఖాజి, ముహమ్మద్ సులైమాన్, సల్మాన్ మన్సూరి పూరి పుట 91, మక్తబ ఇస్లామియా లాహోర్ 2015)

ఒకసారి హజ్రత్ సఅద్ రజి ఎదురుగా వస్తున్నారు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వారిని చూసి మా మామగారు వస్తున్నారు. ఎవరికైనా ఇలాంటి మామ ఉన్నచో చూపించండి అని అన్నారు. ఇమాం తిర్మిజి అందుకు కారణంను ఈ విధముగా తెల్పినారు: రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి తల్లి బనూ జహ్రహ్ తెగకు చెందిన వారు. హజ్రత్ సఅద్ బిన్ అబి వఖాస్ రజి గారు కూడ బనూ జహ్రహ్ తెగకు చెందిన వారే. (జామిఅ తిర్మిజి కితాబుల్ మనాకిబ్ బాబ్ మనాకిబ్ అబూ ఇస్హాఖ్ సఅద్ బిన్ అబీ వఖాస్ హదీస్ సంఖ్య 3752).

హజ్రత్ అబూ హురైరహ్ రజి ఇలా ఉల్లేఖించారు: రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం హిరా పర్వతంపై ఉండగా అది కదలసాగింది. అప్పుడు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా అన్నారు. ఓ హిరా! కదలకుము. ఎందుకనగా నీపై ఒక ప్రవక్త, సత్యవంతుడు, సాక్ష్యమిచ్చు వారు గాకుండా మరెవరు లేరు. ఆ పర్వతంపై ఆ సమయంలో దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం మరియు హజ్రత్ అబూబకర్ రజి, హజ్రత్ ఉమర్ రజి, హజ్రత్ ఉస్మాన్ రజి, హజ్రత్ అలీ రజి, హజ్రత్ తల్హ బిన్ ఉబైదుల్లాహ్ రజి, హజ్రత్ జుబైర్ బిన్ అవామ్ రజి, హజ్రత్ సఅద్ బిన్ అబీ వఖాస్ రజి లు ఉన్నారు. ఇది ముస్లింకు చెందిన కథనము. (సహి ముస్లిం కితాబుల్ ఫజాయిల్ స్సహాబ తల్హతు వ జ్జుబైర్ హదీస్ 2417).

ఇస్లాం ప్రారంభ రోజులలో ముసల్మానులు చాటుగా నమాజ్‌లు చేస్తుండేవారు. ఒకసారి హజ్రత్ సఅద్ రజి మక్కాలోని ఒక లోయలో కొందరు అనుచరులతో కలసి నమాజ్ సల్పుచుండెను. అక్కడికి అన్యారాధులు చేరుకున్నారు. వారు ముసల్మానులను హేళన చేయడం ప్రారంభించారు. వారి ధర్మము అనగా ఇస్లాంలో లోపాలు చూపించడం ప్రారంభించారు. కొట్టుకునే వరకు పరిస్థితి చేరుకున్నది. హజ్రత్ సఅద్ రజి ఒక అవిశ్వాసుని తలపై ఒంటే ఎముకతో బలంగా కొట్టడం వలన అతని తలకు గాయమైనది. ఇస్లాంలో మొదటి సారి రక్తం కార్చు సంఘటన అది. (అల్ అసాబ ఫిత్తమీజ్ స్సహాబ సంపుటి 2, పుట 324, దారుల్ ఫికర్ బెహ్రూత్ లిబ్నాన్ 2001).

మక్కాకు చెందిన అవిశ్వాసులు ముసల్మానులను మక్కా నుండి బహిష్కరించారు. వారిని షుఅబ్ అబూ తాలిబ్‌లో కట్టడి చేసినప్పుడు ముసల్మాను యువకులు కూడ చాలా బాధలను అనుభవించారు. వారిలో హ్జ్రత్ సఅద్ బిన్ అబి వఖాస్ రజి కూడ ఒకరు. వారిని గూర్చి సీరత్ ఖాతమున్నబీయ్యీన్‌లో హ్జ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ రజి గారు ఈ విధముగా వ్రాసారు:

ప్రారంభ కాలంలో కట్టడి చేయబడిన వారు ఎదుర్కొన కష్టాలను, బాధలను చూసినచో ఒళ్ళు జలకరిస్తుంది. కొన్ని సందర్భాలలో జంతువుల వలే అడివిలో ఆకులు తీని బ్రతికినాము అని అనుచరులే స్వయముగా తెల్పినారు. సఅద్ బిన్ అబి వఖాస్ ఇలా తెల్పినారు. ఒక సారి రాత్రి వేళ వారి కాలు ఏదో తడిగా, మెత్తగా ఉన్న పదార్థం పై పడింది. బహుశా అది ఖర్జూరపు ముక్క కావచ్చును. ఆ సమయంలో వారిని ఆకలి ఎంతగా బాధిస్తుందనగా వెంటనే వారు దానిని అక్కడి నుండి తీసి నోట్లో వేసుకున్నారు. అది ఏమిటి? అనే విషయం నాకు నేటికి అర్థం కాలేదు అని చెప్పుకొచ్చేవారు. మరొక సందర్భములో వారికి వేసిన ఆకలికి ఏం చేయాలో తోచని పరిస్థితులలో వారికి ఎండిపోయిన ఒక చర్మము ముక్క నేలపై పడి ఉండగా దొరికింది. వారు దానిని నీటిలో నానబెట్టి, ఆపై శుభ్రం చేసి దానిని కాల్చుకొని తిన్నారు. అలా మూడు రోజులు గడిపారు. (సీరత్ ఖాతమున్నబీయ్యీన్ రచయిత హ్జ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ రజి ఎం.ఏ పుట 166-167).

అల్లాహ్ తాలా ముసల్మానులకు ప్రస్థానం చేయుటకు అనుమతి నిచ్చినప్పుడు హ్జ్రత్ సఅద్ రజి కూడ మదీనాకు ప్రస్థానం చేశారు. అక్కడ వారు తమ అన్యారాధకుడైన సోదరుడు ఉత్బా బిన్ అబి వఖాస్ వద్ద బస చేశారు. ఉత్బా మక్కాలో ఒకరిని హతమార్చినాడు. అందుకే అక్కడి నుండి మదీనాకు పారిపోయి వచ్చి అక్కడే నివాసాన్ని ఏర్పర్చుకున్నాడు.

(రోషన్ సితారే, రచయిత గులాం బారి సైఫ్ గారు సంపుటి 2, పుట 66-67)

హ్జ్రత్ సఅద్ రజి ప్రారంభ కాలంలో మొదట ప్రస్థానం చేసిన వారిలో ఒకరు. హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం మదీనాకు ప్రస్థానం చేసి రావడానికి ముందే వీరు మదీనాకు చేరుకున్నారు. (ఉమ్దతుల్ ఖారి షరహ్, బుఖారి సంపుటి 1, పుట 305, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 2001)

రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం హ్జ్రత్ సఅద్ బిన్ అబి వఖాస్ రజి మరియు హ్జ్రత్ ముస్అబ్ బిన్ ఉమైర్ రజిల మధ్య సోదర బాంధవ్యమును నెలకొల్పినారు. మరొక కథనము ప్రకారం రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం హ్జ్రత్ సఅద్ బిన్ వఖాస్ రజి మరియు హ్జ్రత్ సఅద్ బిన్ ముఆజ్ రజిల మధ్య సోదర బాంధవ్యమును నెలకొల్పినారు. (అత్తబ్ఖాతుల్ కుబ్రా లి ఇబ్నే సఅద్ సంపుటి 3, పుట 103, సఅద్ బిన్ అబీ వఖాస్, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ లిబ్నాన్ 1990).

ఈ సోదర బాంధవ్యములో ఉన్న విభేదాన్ని దూరం చేయవచ్చును. మౌలానా గులాం అలీ గారు ఇచ్చిన సలహా మేరకు హ్జ్రత్ సఅద్ బిన్ అబి వఖాస్ రజికు సోదరుడిగా హ్జ్రత్ ముస్అబ్ బిన్ ఉమైర్ రజినే నియమించడం జరిగింది. అనగా మక్కాలో వీరు హ్జ్రత్ ముస్అబ్ బిన్ ఉమైర్ రజికు సోదరుడిగా ఉన్నారు. కాని మదీనాకు చేరుకున్న తరువాత హ్జ్రత్ సఅద్ బిన్ ముఆజ్ రజికు సోదరుడిగా ఉన్నారు. (రోషన్ సితారే, రచయిత గులాం బారి సైఫ్ గారు సంపుటి 2, పుట 64)

హ్జ్రత్ సఅద్ రజి ఖురైష్‌లకు చెందిన ధైర్యవంతుడైన గుర్రపు స్వారి చేయువారిలో ఒకరు. యుద్ధాలలో రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంను అనుక్షణం కాపాడుకొనుటకు బాధ్యతలు అప్పగించబడిన అనుచరులలో హ్జ్రత్ సఅద్ బిన్ అబి వఖాస్ రజి ఒకరు. (అల్ ఇస్తియాబ్ ఫి మఅరుఫతు స్సహాబ సంపుటి 2, పుట 172, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ లిబ్నాన్ 2010)

అబూ ఇస్హాఖ్ ఇలా ఉల్లేఖించారు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం అనుచరులలో నలుగురు అనుచరులు చాలా తీవ్రమైన దాడులు చేసేవారు గలరు. వారు హ్జ్రత్ ఉమర్ రజి, హ్జ్రత్ అలీ రజి, హ్జ్రత్ జుబైర్ రజి, హ్జ్రత్ సఅద్ రజి. (అల్ అసాబ ఫిత్తమీజి స్సహాబ సంపుటి 2, పుట 325, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 2001).

మదీనా ప్రస్థానం చేసిన తరువాత ఖురైష్‌లు మదీనా పై దాడి చేస్తారనే భయం, చింతన ముసల్మానులకు ఉండేది. అందువలన ప్రారంభ కాలంలో ముసల్మానులు అధికముగా రాత్రి వేళ మేల్కొని ఉండేవారు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం కూడ రాత్రి వేళ మేల్కొని ఉండేవారు. ఈ విషయంలో ఒక కథనము మనకు లభిస్తుంది. హ్జ్రత్ ఆయిషా రజియల్లాహ్ తాలా అన్హా ఇలా ఉల్లేఖించారు: మదీనాకు చేరుకున్న తరువాత ఒక రాత్రి రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం నిద్రించ లేకపోయారు. కావున వారు నా అనుచరులలో ఎవరైన ఒకరు నా బదులుగా నేను కావలి కాస్తున్నటువంటి ప్రాంతంలో కావలి కాసినచో ఎంత బాగుండునో అని ఆలోచించ సాగారు. మరల వారు ఇలా తెల్పినారు: ఇలా మేము ఆలోచిస్తుండగానే ఆయుధాల చప్పుడు వినిపించినది. ఎవరు అక్కడ ? అని రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రశ్నించగా బయట నుండి ఆ వ్యక్తి సఅద్ బిన్ అబి వఖాస్ రజి నేను సఅద్ బిన్ అబి వఖాస్‌ను అని సమాధానం ఇచ్చారు. అందుకు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇక్కడ ఏం చేస్తున్నావు? అని మరల ప్రశ్నించగా, రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం విషయంలో నా మనస్సు శంకించినది. అందుకే రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంకు రక్షణ కల్పించుటకు వచ్చాను అని సమాధానం ఇచ్చారు. అప్పుడు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం సఅద్ కొరకు దుఆలు చేశారు. ఆపై ప్రశాంతముగా పడుకున్నారు. ( సీరత్ ఖాతమున్నబీయ్యీన్ రచయిత హ్జ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ ఎం.ఏ పుట 282-283) (సహి ముస్లిం కితాబుల్ ఫజాయిల్ స్సహాబ, బాబ్ ఫజల్ సఅద్ బిన్ అబీవఖాస్ హదీస్ 2410).

బుఖారి మరియు ముస్లింలకు చెందిన ఆధారము మేరకు మరొక కథనము ఇలా గలదు. ఈ కథనము ఆ ఘటనకు చెందినదే అయినను ఇందులో దుఆను గూర్చిన ప్రస్తావన లేదు. అనగా రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం దుఆ చేసినట్లు లేదు. కాని హ్జ్రత్ సఅద్‌ను గూర్చి ఇమాం తిర్మిజీ గారు వ్రాసిన మేరకు వారి కుమారుడు ఉల్లేఖించిన కథనములో దుఆను గూర్చి గలదు. నా తండ్రి సఅద్ గారు ఇలా తెల్పినారు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వారి కొరకు అల్లాహుమ్మ ఇస్తజిబ్ లి సఅదిన్ ఇజా దాఆ అని దుఆ చేశారు. అనగా ఓ అల్లాహ్! సఅద్ రజి నీతో ఎప్పుడు దుఆ చేసిన అతని దుఆను స్వీకరించుము. ఇక్మాలు ఫి అస్మాఇ ఉ ర్రిజాల్‌లో ఈ విధముగా గలదు. హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం సఅద్ రజి కొరకు అల్లాహుమ్మ సద్దిద్ సహమహు వఅజిబ్ దావతహు అని దుఆ చేశారు. అనగా, ఓ అల్లాహ్ ! సఅద్ రజి బాణమును గురి తప్పకుండా చూడుము. వారి దుఆలను ఆమోదించుము. (రోషన్ సితారే రచయిత గులాం బారి సైఫ్ గారు సంపుటి 2, పుట 67-68).

ఆం హ్జ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం చేసిన ఈ దుఆ వలనే హ్జ్రత్ సఅద్ రజి దుఆలు స్వీకరించబడు వారని ప్రాముఖ్యతను పొందారు.

(అల్ అసాబ ఫిత్తమీజ్ స్సహాబ సంపుటి 2, పుట 324-325, దారుల్ ఫికర్ బెహ్‌రూత్ లిబ్నాన్ 2001)

హ్జ్రత్ సఅద్ బిన్ అబీ వఖాస్ రజి దుఆలు ఆమోదించబడేవి. ఒక వ్యక్తి వారి విషయంలో అబద్ధము అడినాడు. అతనికి వ్యతిరేకముగా సఅద్ రజి దుఆ చేశారు. ఓ అల్లాహ్! ఒకవేళ ఇతడు అబద్ధము ఆడుచున్నచో ఇతని చూపును తీసివేయుము, ఇతని వయస్సును పెంచుము. ఇతనిని సమస్యలకు గురి చేయుము. ఫలితముగా అతనికి ఇలానే జరిగింది. (జామిఉల్ ఉలూమ్ వ హుక్మ్ ఫి షరహ్ ఖమసీన హదీసన్ మిన్ జవామిఉల్ కల్మి సంపుటి 2, పుట 350, మోససతుర్రిసాలతు బెహ్‌రూత్ 2001).

మరొక కథనములో ఇలా గలదు. ఖైస్ బిన్ అబీ హాజిమ్ రజి ఇలా

ఉల్లేఖించారు: ఒకసారి నేను మదీనాలోని వీధులలో వెళ్ళుచున్నాను. నేను హజారు జైత్ ప్రాంతానికి చేరుకోగా ఒక వ్యక్తి వద్ద ప్రజలు గుమికూడి ఉ ండడంను చూశాను. అతడు గుర్రముపై కూర్చొని ఉన్నాడు. పైగా హజ్రత్ అలీ రజిని తిట్టుచున్నాడు. అంతలోనే హజ్రత్ సఅద్ బిన్ అబి వఖాస్ రజి అక్కడికి వచ్చారు. వారిలో చేరి ఏం జరుగుతుందని ప్రశ్నించారు. ఈ వ్యక్తి హజ్రత్ అలీ రజిని తిట్టుచున్నాడు అని సమాధానమిచ్చారు. హజ్రత్ సఅద్ రజి ముందుకు వెళ్ళుచుండగా ప్రజలు దారిని ఇచ్చారు. అలా వారు అతని ముందుకు వెళ్ళి నిలబడి, అతనిని ఓ వ్యక్తి! నీవు హజ్రత్ అలీరజిని ఎందుకు తిట్టుచున్నావు?, వారు అందరి కంటే ముందు ఇస్లాంను స్వీకరించలేదా? వారు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంతో కలసి నమాజ్ సల్పిన మొదటి వ్యక్తి కారా?, వారు ప్రజలలో అందరి కంటే ఎక్కువ ధార్మికత కల్గినవారు కాదా?, వారు అందరి కంటే ఎక్కువ విజ్ఞాన వంతులు కారా? అని ప్రశ్నించెను. మరల హజ్రత్ సఅద్ రజి ఇలా ప్రశ్నించెను. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వారికి తమ కుమార్తెను ఇచ్చి వారికి అల్లుడి భాగ్యమును కల్పించలేదా?, వారు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంతో పాటు యుద్ధాలలో పతాకంను మోయలేదా?. మరల కథకుడు ఈ విధముగా తెల్పినాడు. ఆ తరువాత హజ్రత్ సఅద్ రజి ఖిబ్లా వైపు తిరిగి దుఆ కొరకు చేతులు ఎత్తి, ఇలా దుఆ చేశారు. ఓ అల్లాహ్! ఒకవేళ ఇతడు నీ మిత్రులలో నుండి ఒక మిత్రుడిని అనగా హజ్రత్ అలీ రజిని తిట్టినచో నీవు ఈ సమూహం చెల్లా చెదురు కావడానికి ముందే నీ శక్తిని ప్రదర్శించుము. ఇది ముస్తద్రిక్‌కు చెందిన కథనము. కథకుడు ఖైస్ మరల ఇలా తెలిపెను. దేవుని ప్రమాణం! మేము అక్కడి నుండి చెల్లాచెదురు కాకముందే ఆ వ్యక్తి గుర్రము అతనిని క్రింద పడేసింది. అతని తలను తన కాళ్ళతో రాయికి వేసి కొట్టింది. ఫలితముగా అతని తల పగిలి అతడు అక్కడిక్కడే మరణించాడు. (అల్ ముస్తద్రిక్ కితాబు మఆరుఫతు స్సహాబ బాబ్ సఅద్ బిన్ అబీ వఖాస్ కథనం 6121, సంపుటి 3, పుట 571-572, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 2002).

హజ్రత్ సఅద్ రజి దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం మదీనా ప్రస్థానం చేసిన మొదటి రాత్రివేళలోనే రక్షణ కల్పించినట్లుగా ఖందఖ్ యుద్ధ సమయంలో కూడ రక్షణ కల్పించినట్లు చారిత్రక సాక్ష్యం గలదు. ఆ విషయాన్ని తెల్పుచూ హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజియల్లాహ్ తాలా అన్‌హ్ ఇలా వివరించారు: హజ్రత్ ఆయిషా రజియల్లాహ్ తాలా అన్‌హా ఇలా ఉల్లేఖించారు. హుజూర్ (స) కావలి కాస్తూ అలసిపోయేవారు. అనగా ఆ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం. ఇతర అనుచరులు కావలి కాస్తున్నట్లుగానే హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం కూడ కావలి కాసేవారు. చలి వలన బలహీనులై పోయేవారు. అప్పుడు కొద్ది సేపు నాతో పాటు దుప్పటిలో పడుకొనెవారు. కొద్దిగా వెచ్చదనం తగలగానే మరల లేచి గోతి వద్ద కావలి కాసుటకు వెళ్ళిపోయేవారు. అలా చాలా రోజులు వరుసగా కావలి కాయడం వలన ఒక రోజు చాలా నీరసించిపోయారు. ఆ సమయంలో బహుశా ఏ పుణ్యాత్ముడైన నా బదులుగా కావలి కాసినచో కొద్ది సేపు నేను విశ్రాంతి తీసుకునే వాడిని అని ఆలోచించ సాగిరి. ఇంతలోనే బయటి నుండి సఅద్ బిన్ అబి వఖాస్ అలికిడి వినిపించింది. అందుకు ఇక్కడికి ఎందుకు వచ్చావు? అని హుజూర్ (స) ప్రశ్నించగా, మీకు రక్షణ కల్పించుటకు వచ్చాను అని సమాధాన మిచ్చారు. అందుకు హుజూర్ (స) నాకు రక్షణ కల్పించవలసిన అవసరం లేదు. కాని ఫలాన చోట గోతి వద్ద కావలి కాసినచో ముసల్మానులు సురక్షితముగా ఉంటారు అని ఆదేశించారు. అందుకు సఅద్ కావలి కాయడం కోసం అక్కడికి వెళ్ళారు. అప్పుడు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం కొద్ది సేపు పడుకున్నారు.

( సేకరణ దిబాచ తఫ్సీరుల్ ఖుర్‌ఆన్, అన్వారుల్ ఉలూమ్, సంపుటి 20, పుట 279)

హజ్రత్ సఅద్ బిన్ అబి వఖాస్‌ను గూర్చి మిగిలిన కథనాలను తరువాత ప్రస్తావించెదను.

నేడు కూడ నేను రెండు మూడు పరోక్ష జనాజ నమాజ్‌లను చదివించెదను. వాటిలో మొదటి జనాజ గౌ॥ మాస్టర్ అబ్దుసమీ ఖాన్ గారిది. వీరు కటోగడికి చెందిన వారు. జులై 6వ తేదిన రబ్వాలో మృతి చెందారు. ఇన్నా లిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజివూన్. వీరు 1937వ సం॥లో ఖాదియాన్‌లో జన్మించారు. వీరి తండ్రి గారు అబ్దుర్రహీం కటోడి గారు చాలా కాలంగా జమాఅత్‌కు సేవలందించిన వారిలో ఒకరు. వీరి తాతా గారైన హజ్రత్ చౌద్రీ అబ్దుస్సలాము ఖాన్ కటోడి గారు 1903లో హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం చేతిపై బైఅత్ చేయు భాగ్యమును పొంది, అనుచరులలో చేరినారు. మాస్టర్ సమీ గారు ప్రాథమిక విద్యను ఖాదియాన్‌లోనే పూర్తి చేశారు. అంతలోనే దేశ విభజన జరిగింది. అందు వలన మెట్రిక్ రబ్వాలో పూర్తి చేశారు. వీరికి ఒక కుమారుడు, ఇద్దరు కుమార్తెలు గలరు. వీరి భార్య మూడు సంవత్సరాల క్రితం మృతి చెందినది. 1960లో వీరు బి.ఎస్.సి పూర్తి చేసిన తరువాత తాలిముల్ ఇస్లాం స్కూల్‌లో తాత్కాలిక ఉపాధ్యాయుడిగా సేవలందించారు. 1962లో బి.ఎడ్ పూర్తి చేశారు. ఆ తరువాత పూర్తి స్థాయిలో ఉపాధ్యాయుడిగా నియమించబడ్డారు. 1969లో పంజాబ్ విశ్వవిద్యాలయం నుండి ఎం. ఎడ్‌ను పూర్తి చేశారు. ఫలితముగా సినియర్ ఉపాధ్యాయుడిగా నియమించబడ్డారు. 1972లో తాలిముల్ ఇస్లాం హై స్కూల్ రబ్వాలో ప్రధానోపాధ్యులుగా నియమించబడ్డారు. ఆ తరువాత పాఠశాల ప్రభుత్వ పరమైనందున 1970లో వారి బదిలి అయినది. ఎందుకనగా అది ప్రభుత్వ పాఠశాల అయినందున ప్రభుత్వం వారు వారిని మరో ప్రభుత్వ స్కూల్‌కు బదిలి చేశారు. అలా వారు అనేక స్కూల్‌లలో పని చేశారు. 2005 నుండి 2009 వరకు జయీమ్ అన్సారుల్లాహ్ మరియు 2013 నుండి 2016 వరకు తూర్పు రబ్వాకు చెందిన దారుర్రహ్మత్ ప్రాంతానికి సదర్‌గా సేవలందించారు. వీరు నాకు కూడ ఉపాధ్యాయులే. చాలా మంచిగా చదువులు నేర్పించేవారు. ముఖములో ఎల్లప్పుడు సున్నితత్వము కనిపించేది. అల్లాహ్ తాలా వారిని క్షమించుగాకా! కరుణించుగాకా!, వారి స్థాయిని పెంచుగాకా!, వారి సంతానాన్ని ఎల్లప్పుడు ఖిలాఫత్ అహ్మదియ్య మరియు జమాఅత్‌తో అనుసంధానం చేయును గాకా!. (ఆమీన్).

రెండవ జనాజ గౌ॥ సయ్యద్ ముజీబుల్లాహ్ సాధిఖ్ గారిది. వీరు మే 28వ తేదినా 83 సంవత్సరాల వయస్సులో మృతి చెందారు. ఇన్నా లిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజివూన్. వీరు గౌ॥ సయ్యద్ సాదిఖ్ అలీ సాహెబ్ మరియు సయ్యద సల్మా భేగం బిన్త్ సయ్యద్ మహబూబ్ ఆలం బిహారి గారి కుమారుడు. పవిత్రమైన ఖాదియాన్ నగరంలో వీరు జన్మించారు. ఖాదియాన్ యొక్క పరిశుద్ధ వాతవరణంలో వీరు పెరిగి పెద్దవారైనారు. వీరి తండ్రి గారైన సయ్యద్ సాదిఖ్ అలీ సహరన్ పూర్ గారు హజ్రత్ ఖలీఫతుల్ మసీహ్ అవ్వల్ రహ్మహుల్లాహ్ గారి హస్తాలపై బైఅత్ చేయు భాగ్యమును పొందారు. వారి తాతా గారైన హజ్రత్ సయ్యద్ మహబూబ్ ఆలం బిహారి గారు దేశ విభజన సమయంలో సెప్టెంబర్ 19, 1947వ తేదిన ఖాదియాన్‌లో వ్యతిరేకుల కాల్పులకు బలి అయ్యి వీరమరణంను పొందారు. అదే విధముగా వారి తాతా గారి సోదరుడైన హజ్రత్ సయ్యద్ మహబూబ్ ఆలం గారు సదర్ అంజుమన్ అహ్మదియ్యలో ఆడిటర్‌గా పని చేసేవారు. వీరికి బిహార్ నుండి కాలినడకన ప్రయాణం చేస్తూ ఖాదియాన్‌కు చేరుకున్న ఘనత దక్కినది. అలా వారు బైఅత్ చేశారు. సయ్యద్ మహబూబుల్లాహ్ సాధిఖ్ గారికి ఇక్కడి యు.కేలో ఎరల్స్‌ఫీల్డ్‌లో సదర్‌గా సేవలందించారు. ఆ తరువాత వారు పదవి విరమణ పొందిన తరువాత ఇంగ్లాండ్ అమీర్ గారి కార్యాలయంలో స్వచ్ఛంధముగా 16 సంవత్సరాల వరకు సేవలందించు భాగ్యము లభించినది. ఎంతో కృషితో వారు తమ బాధ్యతలను నెరవేర్చేవారు. ఎల్లప్పుడు వారి ముఖములో సున్నితత్వము, హాస్యకవలికలు కదలాడేవి. హాస్యప్రియులు కూడ. శ్రద్ధతో తమ పనిని చేసేవారు. ఏనదు కూడ భారముగా భావించేవారు కాదు. ఇతరులను ఇబ్బందులకు గురి చేసేవారు కాదు. ఇతరుల పనులను కూడ స్వయముగా వారే చక్కబెట్టుటకు చాలా వరకు ప్రయత్నించేవారు. వీరి వివాహం రబ్వాకు చెందిన రిటైర్డు స్టేషన్ మాస్టర్ బాబు ముహమ్మద్ ఆలం

గారి కుమార్తే అయినా ఆయిషా సాదిఖ్ గారితో జరిగింది. 1968లో వీరి శ్రీమతి గారు కూడ రబ్వాలోని లజ్నా ఇమా అల్లాహ్ కార్యాలయంలో అనేక శాఖలలో సేవలందించారు. వారికి ఇద్దరు కుమారులు, ఇద్దరు కుమార్తేలు. డాక్టర్ కలీముల్లాహ్ సాధిఖ్ గారు ఎం.టి.ఏ లో స్వచ్ఛంధముగా సేవలందిస్తున్నారు. అల్లాహ్ తాలా అనుగ్రహం వలన తహాజ్జుద్ నమాజ్ సల్పువారు. ఉమ్రా చేయు భాగ్యమును కూడ పొందారు. మోకాళ్ళలో విపరీతమైన బాధ ఉండేది. వారి శ్రీమతి ఇలా తెలిపేవారు. వారికి వీలుచైర్ సౌకర్యం కల్పించినప్పటికి నేను ఉమ్రా పుణ్యంను పొందాలను కుంటున్నాను అని తెల్పి వారు కాలి నడకనే ప్రదర్శనలు చేశారు. అదే విధముగా తమ చందా విషయంలో కూడ చాలా జాగ్రతగా ఉండేవారు. వారి పిల్లలు మరియు వారి మిత్రులు అనేక మంది వారి గొప్పతనాన్ని గూర్చి లేఖలు వ్రాసారు. పిల్లలు వారి తల్లిదండ్రుల గొప్పతనాన్ని ప్రస్తావిస్తూనే ఉంటారు. వారి సంతానం జమాఅత్ మరియు ఖిలాఫత్‌తో ముడి పడి ఉండడాన్ని చూసినచో వారు తమ పిల్లల హృదయాలలో జమాఅత్ పట్ల ఎంతటి అభిమానాలను కల్పించారో అర్థమవుతుంది. ఎంతో ఉత్తమముగా వారికి శిక్షణను ఇవ్వడం జరిగింది. కాని ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం తెల్పినట్లుగా మానవుని చుట్టు ప్రక్కల వారు, మిత్రులు ఇచ్చే అటువంటిసాక్ష్యమే వారి గొప్పతనానికి అసలైన సాక్ష్యం అనబడుతుంది. వారి సత్కార్యములకు సాక్షులుగా నిలిచిన వారవుతారు. ఈ అంశం ముజిబుల్లాహ్ సాధిఖ్ గారి విషయంలో సత్యమవుతుంది. వారి అహ్మదియేతర పొరుగువారు కూడ వారి మృతి పట్ల సంతాపం తెలిపారు. వారికి కూడ వీరు సేవ చేసేవారు. తమ పిల్లలతో కూడ వారికి సేవ చేయించే వారు. అదే విధముగా వారు పని చేసిన కార్యాలయంలోని ఇతర సేవకులు కూడ వారి స్వభావం, వారి సంతోష మనస్తత్వం, పనిలో శ్రద్ధ, ఏకాగ్రత వంటి వారి విశిష్టతలను గూర్చి ప్రతి తోటి ఉధ్యోగి వ్రాసి పంపారు. కార్యాలయ పనులు కూడ చేసేవారు, ఇతరులకు సేవలందించేవారు. ఎవరికైన టీ త్రాగించ వలసి వచ్చినచో స్వయముగా టీ త్రాగించేవారు. గత సంవత్సరం నేను ఇస్లామాబాద్‌కు మకాం మార్చినప్పుడు వారు చాలా బాధ పడ్డారు. ఈ విషయాన్ని వారు ఒక ములాఖాత్ సమయంలో ఇక మేము ప్రతి శుక్రవారం ఏ విధముగా మీ వెనకాల జుమా చదవగలం అనే ఆవేదనను కూడ వ్యక్తపరిచారు. అందుకు నేను వారితో ఇన్షా అల్లాహ్ ఎక్కువ జుమాలు బైఅతుల్ ఫుతూహ్‌లోనే చదివించెదను, ఇస్లామాబాద్‌లో చదివించినప్పుడు అక్కడికి కూడ రావచ్చును అని నచ్చజెప్పాను. ఆ మాట విన్న తరువాత వారి ముఖంలో సంతోషం కనిపించింది. హజ్రత్ ఖలీఫతుల్ మసీహుర్రాబేహ్ రహ్మాహుల్లాహు తాలా ప్రస్థానంచేసిన తరువాత ఈ ఉద్దేశంతోనే వారు మస్జిద్ ఫజల్‌కు సమీపంలో ఒక ఇళ్ళును కొనుగోలు చేశారు. తద్వారా వారి పిల్లలు మస్జిద్‌తో అనుబంధాన్ని పెంచుకోవాలని చూశారు. ఆపై స్వయముగా వారు ఒక గంట దూరం ప్రయాణం చేసి పనికి వెళ్ళేవారు. ఆ భావనే వారికి ఇప్పుడు కూడ ఉ ండేను. ఖలీఫా దూరము వెళ్ళుచున్నందున జుమా నమాజ్ ఎలా చదువాలి? అనే చింతన కల్గింది. మొత్తానికి వారు చాలా స్వచ్ఛ స్వభావికులు. ఉత్తములు. ఎంతో విధేయతతో తమ జీవితాన్ని గడిపారు. తమ పిల్లలో కూడా భావాలను పుట్టించారు. అల్లాహ్ తాలా వారిని క్షమించుగాకా!, వారిని కరుణించుగాకా!, వారి స్థాయిని పెంచును గాకా!, వారి పిల్లలకు కూడ ఎల్లప్పుడు ఖిలాఫత్ మరియు జమాఅత్‌తో అనుబంధాన్ని కల్గి ఉందురు గాకా!, వారి కోరిక మేరకు అంతకు మించి కూడ అనుబందాన్ని కొనసాగించు భాగ్యాన్ని కల్పించుగాకా! వారి భార్యను కూడ తమ రక్షణలో ఉంచుకొను గాకా!, వారందరికి మనశ్శాంతి, ప్రశాంతతను చేకూర్చుగాకా!

మూడవ జనాజ నమాజ్ మన పూర్వ సేవకులు, దైవ మార్గపు ఖైది రానా నయీమొద్దీన్ గారిది. వీరిని గూర్చి ముందుగానే ప్రస్తావించాను. కాని గత జుమా రోజున వీరి పరోక్ష జనాజ నమాజ్‌ను చదువించలేక పోయాను. ఇన్షా అల్లాహ్ ఈ జుమా నమాజ్ తరువాత చదువించెదను. అల్లాహ్ తాలా వారిని కరుణించును గాకా!, వారి స్థాయిని అంతస్తులను పెంచు గాకా!.

(గత సంచిక తరువాత)

ఏది ఏమైనప్పటికి కొన్ని వర్గాల వారు ఒకే సారి ఇచ్చిన మూడు తలాక్‌లను మూడుగానే భావిస్తారు. మరియు దానిని తలాక్-ఏ- బత్తగా (తిబుల్ తలాక్‌గా) కూడ ఆమోదిస్తారు. అనగా భార్య, భర్తల మధ్య వివాహ బంధం ఇకపై శాశ్వతముగా రద్దు అయిపోవునట్టి తలాక్. కాని ఇది ఇస్లాం బోధలనకు పూర్తిగా విరుద్దమైన ఆచారం. ఒకసారి మానవుడు తప్పటడుగు వేసినచో ఆ తరువాత పడు అడుగు కూడ తప్పటడుగే అవుతుంది. కావున ఇలాంటి దురాచారాలను అనుసరించడం వలనే ముసల్మానులలో హలాల (తలాక్ ఇచ్చిన మహిళకు ఒక రోజు కోసం ఇతరులతో పెళ్ళి చేయించి, రెండవ రోజు తలాక్ ఇప్పించి, ముందు విడాకులు ఇచ్చిన వ్యక్తితో మరల వివాహం చేయడం) వంటి నీచమైన, సిగ్గు మాలిన ఆచారము జన్మించినది. ఈ ఆచారము ద్వారా కొందరు స్వార్థ పరులైన ఉలమాలు అమాయకపు మహిళలను వినాశనపు గుండంలోకి నెట్టుచుండిరి. అల్లాహ్ తాలా వారికి వివేకం, విజ్ఞానంను అందించుగాకా!, వీరు ఈ కాలపు వాగ్దాత మసీహ్ మరియు మహ్దిని విశ్వసించి వారి ఇరు లోకములను సంస్కరించుకొను గాకా!.

అహ్మదియ్య ముస్లిం జమాఅత్ ఇలాంటి దురాచారాలన్నింటిని తీవ్రముగా వ్యతిరేకిస్తుంది. తలాక్ విషయంలో ఇస్లాం సరైన బోధనను జమాఅత్ అహ్మదియ్య తమ ఫిఖ్‌హ్ పుస్తకములోని 78వ పేజిలో ఈ విధముగా పొందుపర్చినది:

" ఫిఖ్‌హ్ అహ్మదియ్య........ఒకే వేదికపై ఇచ్చిన మూడు తలాక్‌లను, దాని ఫలితమును అంగీకరించదు. పైగా ధర్మ శాస్త్రము మూడు సార్లు వినియోగించు కొమ్మని ఆదేశించిన విషయంను మూడు వివిధ కాలాలలో వినియోగించుకోవాలని కూడ తేల్చి చెప్పినది.

హజ్రత్ ఇబ్నే అబ్బాస్ (ర) ఇలా ఉల్లేఖించిరి. రకానా బిన్ అబ్దుల్ అజీజ్ తన భార్యకు మూడు తలాక్‌లు ఒకేసారి ఇచ్చేను. ఆ తరువాత తాను చేసిన తప్పిదమునకు చాలా పాశ్చాత్తాపము చెందెను. ఉల్లేఖుడు మరల ఈ విధముగా తెలుపెను. ఈ విషయమును గూర్చి తెలుసుకొనుటకు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం నీవు ఏ విధముగా తలాక్ ఇచ్చావని ప్రశ్నించిరి. అందుకు రకాన (ర) నేను మూడు తలాక్‌లు ఇచ్చానని సమాధానం చెప్పెను, అందుకు హుజూర్ గారు ఒకే వేధికపై మూడు తలాక్‌లు ఇచ్చావా? అని మరల ప్రశ్నించిరి. అందుకు అవునని వారు (ర) సమాధానం ఇచ్చిరి. అప్పుడు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం అది ఒక తలాక్‌గానే పరిగణించ బడుతుంది, కావున నీవు కోరుకున్నచో నీ తలాక్‌ను రద్దు చేసుకొన వచ్చునని సూచించిరి. "

**(మస్నద్ అహ్మద్ బిన్ హంబల్, సంపుటి 4, పుట 215, ఫిఖ్‌హ అహ్మదియ్య పుట 80)**

అదే విధముగా హదీస్‌లలో కూడ ఈ విషయం ఇలా గలదు. ఒక వ్యక్తి తన భార్యకు ఒకే వేధికపై మూడు తలాక్‌లు ఇచ్చిన విషయంను గూర్చి ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంనకు విన్నవించగా, ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం చాలా అయిష్టతను ప్రదర్శించుతూ నేను మీ మధ్యలో ఉండగానే మీరు దైవ గ్రంథముతో ఆటలు ఆడుచున్నారా? అని మందలించిరి.

**(సునన్ నిసాయి, కితాబు త్తలాక్, బాబ్ అస్సలానుల్ మజ్‌మూఅతు)**

వివాహం సమయంలో అబ్బాయిని, అమ్మాయిని ఇరువురి సమ్మతంను అడిగి తెలుసు కున్నప్పుడు విడాకుల విషయంలో అమ్మాయి ఇష్టా ఇష్టాలను తెలుసుకోకుండా కేవలం అబ్బాయి సమ్మతంనే ఎందుకు పరిగణంలోకి తీసుకుంటారు? అనే ఆరోపణను నేటి కాలంలో చాలా అధికముగా లెవనెత్తడం జరుగుతుంది.

అందుకు ప్రథమ సమాధానం ఏమిటనగా, ఇస్లాం ధర్మము పురుషులకు, స్త్రీలకు ఒకరి నుండి మరొకరు వేరు కావడం కోసం ఇరువురికి పూర్తి అధికారములను ఇచ్చినది. పురుషునికి తలాక్ ఇచ్చు అధికారంను ఇచ్చినట్లే, స్త్రీలకు కూడ ఖులహ్ ద్వారా భర్త నుండి వేరు అయ్యేందుకు పూర్తి

హక్కు నిచ్చినది. అందుకు భర్త సమ్మతంతో ఎలాంటి పని లేదు. వాస్తవం ఏమిటనగా హిందు పర్సనల్ లా లో ఎన్నో సమస్యలను ఎదుర్కొన్న తరువాత విడాకులను అమోదించడం జరుగుతుంది. కాని పరస్పర ఒప్పందం అనే నిబంధనల వలన ఆ విడాకులు ఆచరణాత్మకమైన కార్యరూపంను దాల్చలేక పోవుచున్నాయి. ఫలితముగా భార్య భర్తల మధ్య, వారి కుటుంబాల మధ్య విభేదాలు అధికమై చివరికి ప్రాణాలు తీయడం లేదా ప్రాణాలు తీసుకోవడం వంటి పరిస్థితులు ఎదురవుచున్నవి. భార్య నుండి శాశ్వత విముక్తి పొందడం కోసం ఆమెను హతమార్చడం కన్న భర్తలకు మరొకదారి కనిపించడం లేదు. లేదా ఈ అసంపూర్ణమైన విడాకుల వలన పురుషుడు మరొక స్త్రీని వివాహమాడ కుండానే ఆమెతో కలసి వైవాహిక జీవనంను కొనసాగిస్తున్నాడు. ఫలితముగా అట్టి మహిళల హక్కులు కూడ నేల రాలుతున్నాయి. ఇవి ప్రతి గ్రామములలో, ప్రతి పట్టణాలలో మనకు వినిపించే కథలు. అందుకే ఇస్లాం ధర్మం ఇలాంటి దుర్ఘటనలు చోటు చేసుకోకుండ ఉండుటకు తగు ముందు జాగ్రతలు తీసుకొనుచు విడాకులలో ప్రత్యర్థి సఖ్యతను నిబంధనగా పేర్కొనలేదు.

రెండవ సమాధానం ఏమిటనగా: విడాకులు ఇచ్చునప్పుడు భార్య ఇష్టా ఇష్టాలను తెలుసుకోవలసిన అవసరం లేదని చెప్పడం వాస్తవమే అయినా, ఒకవేళ భార్య భర్తలు ఇరువురు పరస్పరం సంప్రదింపులు జరుపుకొని ఒక అవగాహనకు వచ్చి విడాకులు తీసుకోదలచినచో అట్టి ప్రక్రియను ధర్మ శాస్త్రము ఎక్కడా ఖండించలేదు. పైగా ఇలాంటి ప్రక్రియను ఎంతో సధారముగా అహ్వానిస్తున్నది. కాని ఇది అందరి విషయంలో సాధ్యం కాదు. మొత్తానికి ఏ వ్యక్తి అయినా విడాకులు ఇచ్చుటకు ముందు ఒకవేళ తన భార్యతో సంప్రదింపులు జరిపి విడాకులు ఇవ్వదలచుకున్నచో ఈ విధానాన్ని ధర్మ శాస్త్రము ఎక్కడ తప్పు పట్టలేదు.

కొద్ది సేపు మనం విడాకులు ఇచ్చుటకు భార్య అంగీకారం తప్పనిసరి అని భావించినచో దాని పరిణామాలు ఎలా ఉండునో ఒక్కసారి చూద్దాం. విడాకులకు ముందు ఒకవేళ భార్యను సంప్రదించినచో భార్య నుండి రెండు సమాధానలు వచ్చును. ఆమే (1) విడాకులకు సంఘీభావం తెలుపడం. (2) విడాకులను తిరస్కరించడం. ఒకవేళ మెదటి సమాధానం వచ్చినచో అనగా భార్య కూడ భర్త నుండి విడాకులు ఆశించుచున్నచో ఇందులో ఎవరికి ఎలాంటి అభ్యంతరాలు ఉండవు. కాని ఒకవేళ రెండవ సమాధానం వచ్చినచో అనగా భార్య విడాకులను తిరస్కరించినచో, పైగా భార్య ఎన్ని తప్పులు చేసినను, ఎన్ని విధాలుగా అనిశ్చితిని నెలకొల్పినను, భర్త నుండి భార్య విడాకులు ఆశించనందున ఆమేతోనే జీవితాంతం సహజీవనం చేయాలని తీర్మాణించినచో, అట్టి తీర్మాణం భర్తలపై దౌర్జన్యం చేసినట్లుగా ఉండును.

పైగా ఇలాంటి తీర్మాణంను ప్రపంచములో ఏ న్యాయ స్థానము వినిపించదు. కావున దీని వలన తెలసినదేమనగా, ఒక దోషి కోసం మరొక నిర్దోషిని హింసించడం న్యాయం కాదు. కావునా, విడాకుల విషయంలో భార్య అంగీకారం తెల్పినను, తెల్పకున్నను భర్తలకు విడాకులు ఇచ్చివేయడమే శ్రేయస్కరం అని తెలుస్తుంది. అలాంటప్పుడు విడాకుల విషయంలో వారి అభిప్రాయాన్ని, అంగీకారమును తెలుసుకోవలసిన అవసరం ఏమున్నది?. ఈ విషయమును దృష్టిలో ఉంచుకొనే ఇస్లాం ధర్మము విడాకుల విషయంలో భార్య సంఘీభావంను తప్పనిసరిగా తీసుకోవాలని తెలుపలేదు. ఒకవేళ ఎవరైనా సంఘీభావంను తీసుకోదలచినచో వారిని వారించడం లేదు. అదే విధముగా విడాకులు ఇచ్చు సమయంలో భర్త సరైనా కారణాలు చూపుతున్నాడా? లేదా? మరియు వాస్తవానికి అతను అన్యాయమునకు గురి అయినాడా? లేదా? అనే విషయాలను న్యాయస్థానములు తప్పక పరిగణలోకి తీసుకోవాలి. న్యాయ స్థానాలు అన్ని కోణాలలో దర్యాప్తును క్షుణ్ణముగా పరిశీలించిన పిదపయే విడాకులు మంజూరు చేస్తూ, విడాకులు పొందిన స్త్రీల హక్కులను వారికి అందునట్లుగా తగు ఆదేశాలు జారి చేయాలి. మొత్తానికి ఈ విషయంలో ఇస్లాం ధర్మము విడాకులు పొందిన స్త్రీలకు వారి హక్కులను పూర్తి స్థాయిలో చెల్లించుటకే ప్రాముఖ్యతను చూపినది. కాని విడాకుల కోసం వారి అంగీకారంను తీసుకొనుటలో మాత్రం కాదు. ఈ విషయంను రాబోవు పేజిలలో నిరూపించెదము. హక్కులనే కాకుండా వారితో సత్ప్రర్తనతో నడుచుకొమ్మని ఇస్లాం ధర్మము ఎంతో ఆదర్శవంతమైన బోధనలను బోధించడం జరిగినది. ఈ క్రమంలోనే ఈ క్రింది నియమాలను నిర్ధారించడం జరిగినది. భార్య భర్తలు విడాకులు పొందినచో వారి పిల్లలు 9 సంవత్సరాల వయస్సు వరకు తల్లి సంరక్షణలోనే ఉంటారు, వారి ఆలనా పాలనా, వారి శిక్షణ, వారి విద్య మరియు ఇతర ఖర్చులన్ని భర్తయే చెల్లించును. ఒకవేళ భార్య తప్పిదము వలన భర్త తన నిజాయితిని నిరూపించు కుంటూ విడాకులు ఇచ్చినను భర్త వివాహ సమయంలో ప్రకటించిన మెహర్‌ను పూర్తిగా చెల్లించవలెను. మెహర్ విషయంలో ధర్మ శాస్త్రము ఒక నిర్దిష్ట నగదును నిర్ణయించకున్నను, మెహర్ యొక్క ఉద్దేశమును దృష్టి యందుంచుకొని అహ్మదియ్య ముస్లిం జమాఅత్ రెండవ ఖలీఫా హజ్రత్ మిర్జా బషీరొద్దిన్ మహమూద్ అహ్మద్ గారు పురుషుని 6 నెలల నుండి 1 సంవత్సరము వరకు సంపాదించే సంపానను మెహర్‌గా చెల్లించవలెనని ఆదేశించిరి. ఇవియే గాకా ఒకవేళ భర్త తన భార్యకు ప్రేమతో కానుకల రూపంలో ఏవేని ఆభరణాలు, నగదు, స్థిరాస్థులను ఇచ్చినచో, వాటి విలువ వేలలో గాని, లక్షలలో గాని, కోట్లలో గాని ఉన్నను విడాకులు పొందిన తరువాత వాటిని వెనుకకు తీసుకోకూడదని ధర్మ శాస్త్రము బోధించినది. విడాకులకు ముందు కానుకల రూపంలో ఇచ్చిన వాటిని, విడాకుల తరువాత తీసుకునే హక్కు భర్తకు ఏ మాత్రం లేదు. ఈ విషయమునే అల్లాహ్ తాలా పవిత్ర ఖుర్ఆన్‌లో ఇట్లు బోధించెను:

**అనువాదము:** మీరు ఒక భార్యకు బదులుగా మరొకరిని భార్యగా తెచ్చుకోవాలని నిర్ణయించుకున్నచో, మీ భార్యకు ధన రాశులిచ్చినను వాటిలో నుండి ఏమియు తీసుకోకూడదు, ఆమెను మీరు నేరారోపణకు గురి చేయుచూ, స్పష్టముగా పాపము చేయుచూ వాటిని తీసుకొందురా?. (నిసా: 21)

మరల అల్లాహ్ తాలా ఈ విధముగా తెలుపెను:

**అనువాదము**: విడాకులను రెండు సార్లు ప్రకటించ వచ్చును. (తరువాత) సముచితమైన పద్ధతిలో నిలుపుకోనవచ్చును, లేదా ఏదేని దయతో పంపి వేయవచ్చును. కాని అల్లాహ్ ఏర్పర్చిన నియమములను ఆ ఇరువురు పాటించలేరని భయము పొందినప్పుడు మీరు వారికి ఇచ్చిన వాటిలో నుండి దేనిని తిరిగి తీసుకొనుట ధర్మము కాదు. (బఖ్రాహ్ :230)

పై రెండు సూక్తులలో విడాకులు ఇచ్చిన మహిళలతో దురుసుగా వ్యవహరించ రాదని, వారిని హేళనకు గురి చేయరాదని, ఒకవేళ వారు మరొక చోట వివాహం చేసుకొనుటకు సిద్ధమైనచో వారికి ఎలాంటి ఆటంకములు కల్గించరాదని, వారి వివాహ సంబంధములను చెడ గొట్టరాదని స్పష్టముగా తెలుపడం జరిగినది.

ఈ విషయమునే అల్లాహ్ తాలా మరల ఈ విధముగా తెలుపెను.

**అనువాదము**: మీరు స్త్రీలకు విడాకులు ఇచ్చినప్పుడు వారికి నిర్ధారించబడిన నియమిత కాల వ్యవధిలో వారిని సముచితమైన పద్ధతిలో స్వీకరింపుడు, లేదా మరేదేని సముచిత పద్ధతిలో వారిని పంపి వేయుడు, కాని వారిని కష్టపెట్టవలెనన్న ఉద్దేశముతో ఆపకుము, ఇట్లు చేయువాడు నిశ్చయముగా తన ఆత్మకే ద్రోహము చేసుకొనును. (బఖ్రాహ్ :232)

అల్లాహ్ తాలా మరల ఇట్లు తెలుపెను:

**అనువాదము:** మీరు స్త్రీలకు విడాకులు ఇచ్చినప్పుడు వారు తమ నియమిత కాలమును పూర్తి చేసుకొని సఖ్య మార్గమున పరస్పర అంగీకారముతో (కాబోవు) భర్తలను వివాహ మాడదలచినచో వారిని అడ్డుకొనకుము. మీలో అల్లాహ్‌పై, ధర్మనిర్ణయ దినముపై విశ్వాసమున్న వారికి ఇదొక ఉపదేశము. ఇది మీకు అన్నిటి కంటే సౌభాగ్యకరము, పరిశుద్ధము, (ఈ విషయంలో ) అల్లాహ్ సర్వజ్ఞుడు. కాని మీకు ఏమియు తెలియదు. (233)

పై రెండు సూక్తులలో కూడ విడాకులు పొందిన మహిళలకు సమయానుకూలంగా, వారి పరిస్థితులకు అనుగుణముగా ప్రయోజనం చేకూర్చుటకు ప్రయత్నించుమని ఆదేశించడమైనది. అల్లాహ్ తాలా మరల ఈ విధముగా తెలుపెను.

☆ وَلِلْمُطَلَّقٰتِ مَتَاعٌۢ بِالْمَعْرُوْفِ
حَقًّا عَلَى الْمُتَّقِيْنَ (سورۃ البقرہ آیت 241)

EDITOR
SYED RASOOL NIYAZ
Mobile. :+91 9493113322
SUB EDITOR:
MUHAMMAD AKBAR
Mobile. :+91 9948692101
e-mail: badartel001@gmail.com

REGISTERED WITH THE REGISTER OF THE NEWS PAPERS FOR INDIA AT NO: PUNTEL/2016/68817

Weekly BADAR Qadian బదర్ వార పత్రిక ఖాదియాన్

Distt: Gurdaspur (Pb.) INDIA Qadian - 143516

POSTAL REG NO GDP-38/2020-2022, Vol. 5. Thursday, 27 AUG 2020 Issue No. 35.

MANAGER
NAWAB AHMAD
Mobile. : +91 94170-20616
e-mail:managerbadrqnd@gmail.com
website:www.akhbarbadarqadian.in
www.alislam.org/badr

ANNUAL SUBSCRIPTION:Rs.500/- (Per Issue: 9/- ) (WEIGHT: 20-50, grms / issue)

**అనువాదము:** విడాకులిచ్చిన స్త్రీలకు కూడ సముచితమైన లాభమును చేకూర్చవలెను, దైవభీతి గల వారికి (ఇది) శ్రేయస్కరము.

**అనువాదము**: స్త్రీలను స్పృశించక ముందు, శుల్కము నిశ్చయించక ముందు ఒకవేళ వారికి విడాకులు ఇచ్చినచో మీకు ఎలాంటి పాపము అంటదు. విడాకులు ఇచ్చినప్పుడు ధనికుడు తన స్తోమతను బట్టి, పేదవాడు తన స్తోమతను బట్టి వారికి లాభము చేకూర్చుటకు తగిన సామాగ్రిని అందజేయవలెను. మేలుచేయు వారికి ఇది కర్తవ్యము. (బఖ్రాహ్ :237)

**అనువాదము:** శుల్కము (మెహర్)ను నిశ్చయించుకొని, స్పృశించక పూర్వము వారికి విడాకులిచ్చినచో ఆ శుల్కములో సగ భాగము వారికి చెల్లించవలసి యుండును. (బఖ్రాహ్:238)

ఈ విధముగా ఇస్లాం ధర్మము విడాకులు పొందిన మహిళలకు పూర్తి హక్కులను చెల్లించవలెనని ఆదేశించడమైనది. అంతేగాకా వారితో సముచితముగా వ్యవహరించవలెనని పదే పదే సూచించడం జరిగినది.

ఈ సూక్తిని విశదీకరిస్తూ అహ్మదియ్య ముస్లిం జమాఅత్ రెండవ ఖలీఫా హజ్రత్ మిర్జా బషీరొద్దిన్ మహమూద్ అహ్మద్ (ర) గారు తఫ్సీరే సఫీర్‌లో ఈ విధముగా తెల్పిరి: " విడాకులు పొందిన మహిళలతో సముచితముగా నడుచుకొమ్మని పదే పదే సూచించడం జరిగినది. ఎందుకనగా సహజంగా విడాకులు ఇచ్చిన తదుపరి వారి పట్ల దురుసుగా ప్రవర్తించే అవకాశములు అధికముగా ఉండును. అందుకే వారి పట్ల సముచితముగా నడుచుకొమ్మని పదే పదే ఆదేశించడమైనది. ఈ ఆదేశంపై విడాకులు ఇచ్చినవారు ఆచరించినచో తగాదలన్నియు, జగడములన్నియు దూరమవును. పైగా తప్పని పరిస్థితులలో ఇచ్చే తలాక్ వ్యవస్థ న్యాయబద్ధమైనందున పై ఆదేశానుసారం నడుచుకున్నచో విడాకులు ఇవ్వడం వలన నేడు ఏర్పడుచున్న క్లిష్ట పరిస్థితులు ఏనాటికి ఏర్పడేవి కావు. అన్నిటిని మించి ఇరుపక్షాల వారు కూడ కేవలం తప్పని పరిస్థితులలోనే భార్య భర్తలు విడాకులు తీసుకున్నారని అర్థం చేసుకునేవారు, ఫలితముగా నేడు ఏర్పడుచున్న వైశమ్యాలు, వైరుధ్యాలు కూడ ఏనాడు జనించేవి కాదు. అంతేగాకా విడాకులు పొందిన మహిళలకు ఒక సంవత్సరము పాటు తమ గృహములో ఉండే అవకాశంను కూడ కల్పించడం జరిగినది. ఒకవేళ ఒక విశ్వాసి కోరుకున్నచో ఒక సంవత్సరమును మించి కూడ గృహములో ఉండే అవకాశమును కల్పించవచ్చును. ఈ సూక్తికి ఇదే సరైన అర్థం. ఎందుకనగా مَتَاعٌ అనగా కేవలం సామాగ్రిని సమకూర్చడం కాదు. వాటి నుండి ప్రయోజనంను కూడ అందించడం. ".

విడాకుల విషయంలో ఇక్కడ మిక్కిలి తెలియ జేయునదేమనగా, తలాక్ లేదా ఖులహ్ తీర్మాణం చేయుటకు ముందు భార్య, భర్తల మధ్య సంధి కుదుర్చుటకు పూర్తి స్థాయిలో ప్రయత్నించుమని పవిత్ర ఖుర్ఆన్ ఖజఅ బోర్డ్‌ను సూచించడమైనది. ఈ విషయమును అల్లాహ్ తాలా ఈ విధముగా తెల్పుచున్నాడు.

**అనువాదము:** ఒకవేళ ఆ ఇరువురి ( భార్య భర్తలు) మధ్యలో (జీవితంలో) విభేధాలు తలెత్తుననే భయము కల్గినచో ఒక వ్యక్తిని ఆ భర్త బంధువుల నుండి, మరొక వ్యక్తిని భార్య బంధువుల నుండి నియమించుము. ఒకవేళ వారు ఆ ఇరువురి మధ్య రాజి కుదుర్చుటకు ప్రయత్నించినచో అల్లాహ్ తాలా వారి ఇరువురి ( భార్య భర్తల) మధ్య అనుబంధమును పెంచును. అల్లాహ్ సర్వజ్ఞుడు, విజ్ఞుడు.

ఈ సూక్తిలో అల్లాహ్ తాలా ముందుగా భార్య భర్తల మధ్య రాజి కుదుర్చుటకు ప్రయత్నించమని ఆదేశించడం జరిగినది. మహిళలకు ఇస్లాం ధర్మము ఎంతో ఉపకారం చేసినది. భార్యలతో మర్యాదగా వ్యవహరించడం, వారి హక్కులను గూర్చి ఇస్లాం బోధించిన బోధనలను ఇచట మేము ప్రత్యేకముగా ప్రస్తావిస్తున్నాము. భార్యలతో మర్యాదగా నడుచుకోవాలని బోధిస్తూ అల్లాహ్ తాలా పవిత్ర ఖుర్ఆన్‌లో ఈ విధముగా తెలుపెను.

అనువాదము: ఓ విశ్వాసులారా! మీరు బలవంతముగా మీ భార్యల ఆస్థికి వారసులు కావడం సమజసం కాదు, మీరు వారికి ఇచ్చినదానిలో నుండి కొంత భాగమును తిరిగి తీసుకొను ఉద్దేశముతో వారిని బాధించకుము, ఒకవేళ వారు ఏదేని సిగ్గు మాలిన పనికి పూనుకున్నచో (పైన పేర్కొనబడిన ఆదేశము ప్రకారము తీసుకోవచ్చును). వారి పట్ల మర్యాదగా వ్యవహరించుము. ఒకవేళ మీరు వారిని అయిష్టపడుచున్నచో (గుర్తుంచుకొనుము) బహుశా అల్లాహ్‌తాలా మీరు అయిష్టపడు ఒక అంశంలోనే మీకు ప్రయోజనం చేకూర్చు సామాగ్రిని ఏర్పర్చవచ్చును.

ఈ సూక్తిలో **వ ఆషిరు హున్నా బిల్ మాఅరుఫి** అనే పదాలతో మీ భార్యల పట్ల మర్యాదగా ప్రవర్తించుమని ఎంతో విశిష్టమైన బోధనను బోధించడమైనది. అంతేగాకా మీ భార్యలకు వారి పితృతార్జితం నుండి లభించిన ఆస్థిని బలవంతముగా తమ ఆధీనంలోకి తీసుకొనుటకు ప్రయత్నించకుము అని కూడ ఆదేశించడమైనది. అంతేగాకా మీరు మీ భార్యలకు ప్రేమతో ఇచ్చిన కానుకలను తిరిగి తీసుకొనుటకు ప్రయత్నించరాదని హెచ్చరించడమైనది. ఒకవేళ ఎవరైనా తన భార్యను అయిష్టపడుచున్నచో మరొక్క సారి వారి ఆలోచనలను సరిచూసుకొమ్మని హితబోధ చేయడమైనది, ఎందుకనగా మీరు వ్యతిరేకిస్తున్న మీ భార్యలోనే బహుశా అల్లాహ్ తాలా మీ ఉజ్వల భవిష్యత్తుకు కావలసిన శుభములను అనుసంధానం చేసి ఉండవచ్చును. కావున ఈ విషయంలో జాగ్రత తీసుకోవలెను.

మరల అల్లాహ్ తాలా పవిత్ర ఖుర్ఆన్‌లో ఈ విధముగా బోధించెను. وَلَهُنَّ مِثْلُ الَّذِىْ عَلَيْهِنَّ بِالْمَعْرُوْفِ (బఖ్రాహ్: 229). ధర్మ శాస్త్రము ప్రకారము స్త్రీలపై పురుషులకు ఉన్నంత హక్కు పురుషులపై స్త్రీలకు ఉండును.

ఈ సూక్తిలో ప్రత్యేకించి మహిళల హక్కులను గూర్చి విడమర్చి చెప్పడం జరిగినది. జమాఅత్ అహ్మదియ్య రెండవ ఖలీఫా హజ్రత్ మిర్జా బసీరొద్దిన్ మహమూద్ అహ్మద్ గారు وَلَهُنَّ مِثْلُ الَّذِىْ عَلَيْهِنَّ بِالْمَعْرُوْفِ తఫ్సీరే కబీర్‌లో ఈ సూక్తిని విశ్లేషిస్తూ ఈ విధముగా వ్రాసిరి: " ఈ సూక్తిలో సమానత్వంను గూర్చి విడమర్చి చెప్పడం జరిగింది. అనగా మానవులైనందున స్త్రీ, పురుషులు ఇరువురికి సమానమైన హక్కులు గలవు. ఏ విధముగానైతే భర్తల హక్కులను నెరవేర్చడం భార్యల బాధ్యతగా పేర్కొనడం జరిగినదో అదే విధముగా భార్యల హక్కులను నెరవేర్చడం కూడ భర్తల బాధ్యతగానే పేర్కొనడం జరిగింది.

హజ్రత్ ముహమ్మద్ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం అవతరణకు పూర్వం వరకు మహిళల హక్కులను ఎవరు సమర్థించలేదు. పైగా వారిని చలనం గల ఆస్థిగా భావించేవారు. వారి జీవిత లక్ష్యం కేవలం పురుషుల కోరికలను తీర్చు వారిగానే లెక్క కట్టేవారు. ........ కేవలం ఇస్లాం ధర్మము మాత్రమే ఆ నాటి నుండి నేటి వరకు మహిళల మానవత వాదమును ప్రపంచము నలుమూలలలో చాటి చెప్పినది. హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం గారే ప్రథమముగా మహిళలకు సమానమైన హక్కులను కల్పించారు. పై సూక్తి యొక్క భావంను ప్రజల హృదయాలలో స్థిరపర్చారు.

Printed & Published by: Jameel Ahmed Nasir on behalf of Nigran Board of Badar. Name of Owner: Nigran Board of Badar. And printed at Fazle-Umar Printing Press. Harchowal Road, Qadian, Distt. Gurdaspur-143516, Punjab. And published at office of Weekly Badar Mohallah - Ahmadiyya, Qadian Distt. Gsp-143516, Punjab. India. Editor:Syed Rasool Niyaz